కర్నూలు | నంద్యాల

వార్త

18 డిసెంబర్, 2024 బుధవారం పేజీలు 4

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించండి : జిల్లా కలెక్టర్

**నంద్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎస్సి, బిసి ఇతర సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి చేపట్టాల్సిన మౌలిక వసతుల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత సంక్షేమ అధికారులు, ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 37 ఎస్సి, బిసి ఇతర సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించి పనులు ప్రతిపాదించి పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేసుకోవాలని సంబంధిత సంక్షేమ అధికారులు, ఇంజనీర్లను ఆదేశించారు. వసతి గృహాల్లో నీటి సౌకర్యం ఉన్న మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, మస్కిటో నెట్‌లు, విద్యుత్ పరికరాలు, తలుపుల మరమ్మతులు, పై కప్పు లీకేజీ, ఫ్లోరింగ్, ప్రహరీ గోడలు తదితర పనులకు ప్రభుత్వం 8.29 కోట్ల రూపాయలను విడుదల చేసిందన్నారు. ఈ మేరకు సంబంధిత ఇంజనీరింగ్, సంక్షేమ అధికారులు సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఎస్టిమేట్లు తయారుచేసి పరిపాలన ఉత్తర్వులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్లైన్లో సంబంధిత పనులకు టెండర్లు పిలిచి పనులు అప్పగించి జనవరిలో పనులు ప్రారంభం కావాలన్నారు. చేపట్టిన మౌలిక వసతుల పనులన్నీ ఫిబ్రవరి నెలాఖరిలోపు పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పూర్తి చేసిన పనులన్నింటికీ మార్చి 1 లోపు బిల్లులు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, ట్రైబల్ వెల్ఫేర్, ఏపీఈడబ్ల్యూఐడిసి, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, సమగ్ర శిక్ష అభియాన్ ఇంజనీర్లు, వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

**- ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గం 33వ వార్డు పాత కల్లూరు ఊరవాకిలి నందు ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅ అతిధులుగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంగళవారం జరిగిన రెవిన్యూ సదసులో 42 అర్జీలు రావడం జరిగిందని ముఖ్యంగా పట్టాదారు పాసు బుక్కులు లేనివారు అన్‌లైన్‌లో అడంగల్‌లో పేరులేని వారు పట్టాలు తమ పేరుమీద లేవని కొందరు ఎక్కువ శాతం భూమికి సంబంధించిన అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఈసమస్యను త్వరగా పరిష్కరించమని కల్లూరు ఎమ్మార్వో ఆంజనేయులుకు అదేశించారు. సాయంత్రం వరకు తమసిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా తెలియజేయవచ్చని తహాశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో నోడల్ అఫీసర్ నగా సుధా, ఎండోమెంట్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, విఆర్వోలు, మరియు ఇతర శాఖాధికారులు నాయకులు పాల్గొన్నారు.



# సాగులో.. కూటమి హవా..!

- నీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవాలు..
- అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులన్నీ కూటమి వారికే..
- పోటీకి దూరంగా వైసీపీ శ్రేణులు..

"సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి హవా చూపింది.. దాదాపు అన్ని చోట్లా పెద్దగా పోటీ లేకపోవడంతో అన్ని ఏకగ్రీవం అయ్యాయి.. గడచిన ఐదేళ్ల పాలనలో వైసీపీ జిల్లాలో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా వాటిని నిస్తేజం చేసేసింది..కానీ కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే సాగునీటి సంఘాల ఎన్నికలకు పచ్చజెండా ఊపింది.. ఈ నేపథ్యంలో జిల్లాలోసాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగగా, దాదాపు అన్నీ స్థానాలు ఏకగ్రీవమై కూటమి పార్టీల ఖాతాలో పడ్డాయి..మంగళవారం జరిగినసాగునీటి పంపిణీ కమిటీ(డిస్ట్రిబ్యూటరీకమిటీ)డీసీకి సంబంధించి అధ్యక్ష స్థానాలన్నీ కూటమి మద్దతుదారులే ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు"..



**కోసిగి, డిసెంబరు 17, ప్రభాతవార్త :** జిల్లాలో మూడు పార్టీలు ఎక్కడిక్కడ సమన్వయం చేసుకుంటూ పదవుల పంపకంలో ఐక్యంగా ముందుకు కదిలి మంచి ఫలితాలురాబట్టాయి.. వాస్తవానికి కొన్ని నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ తుడిచి పెట్టుకు పోయింది..రాష్ట్రంలో మచ్చుకు మాత్రమే సీట్లను గెలుచుకుని కనీస ప్రతిపక్షం హోదాను కూడా వైసీపీ సంపాదించుకోలేదు.. దీంతో అన్ని నియోజకవర్గాల్లోనూ కూటమి మద్దతుదారులే ముందుకు వచ్చారు.. సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటీకి టీడీపీ, జనసేన, బీజేపీ నుంచే పోటికి అభ్యర్థులు బరిలోనిలబడ్డారు.. అటు ఓటమి తర్వాత వైసీపీ కాస్తా మౌనం దాల్చింది.. దీంతో సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటికి పెద్దగా ఎవరూ ముందుకు రాలేదు.. ఫలితంగా అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు పోటీ చేసిన దాదాపు అన్ని స్థానాలు ఏకగ్రీవమై పోయాయి.. ముఖ్యంగా ఎక్కడా అల్లర్లు, గొడవలు జరగకుండా జిల్లా ఎస్పీ బిందుమాధవ్ నేతృత్వంలో అన్ని ప్రాంతాల్లో కంట్రోల్ రూంల నుంచి అధికారులుఈ ఎన్నికలను పర్యవేక్షించారు.. ప్రధానంగా ఎన్నికల్లో టీడీపీ తరుపున సాగునీటి సంఘం అధ్యక్షుడిగా నిలబడిన చోట ఉపాధ్యక్షపదవి జనసేనకు, లేక బిజేపికి ఇచ్చేలా కూటమి పార్టీల నేతలు అంగీకారానికి వచ్చారు.. జనసేన లేక బిజేపి అధ్యక్ష స్థానానికిబరిలో ఉన్నచోట టీడీపీ అభ్యర్థికి ఉపాధ్యక్ష పదవి వచ్చేలా నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు.. కర్నూలు జిల్లా వ్యాప్తంగా మేజరు, మైనర్ ఇరిగేషన్ కింద 1,212 ప్రాదేశిక సంఘాలు ఉన్నాయి.. ఈ ప్రాదేశిక సంఘం నుండి ఒకఅధ్యక్షుడిని, ఒక ఉపాధ్యక్షుడిని ఎన్నుకున్న తరుణంలో...

• వివరాలు 2లో

# ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండ చూస్తాం

**- సమ్మతగేరి ఎస్ఎస్ ట్యాంక్‌ను పరిశీలించి సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఆలూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త**

గ్రామాల్లో ఉన్న ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండ చూస్తామని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గంలోని హాళగుంద మండల పరిధిలోని సమ్మతగేరి గ్రామం వద్దనున్న తాగునీటికి సంబంధించిన సిపిడబ్ల్యుఎస్ హెడ్ వర్క్స నీటిట్యాంకు స్థల ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ భరద్వాజ్ మాట్లాడుతూ సమ్మతగేరి సిపిడబ్ల్యుఎస్ పరిధిలో ఉన్న సమ్మతగేరి, ఎంఎం గుంది, ఎల్లార్తి, బిజి హాళ్లి, పెద్దహ్యాట, చిన్నహ్యాట, కోగిలతోట గ్రామాలలో తాగునీటి పంపిణీ ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండ ఎప్పటికప్పుడు సంబంధిత ఆర్‌డబ్లు యఎస్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం పెద్దహ్యాట, ఎల్లార్తి గ్రామాల్లో పర్యటించి గ్రామ ప్రజలతో సమ్మతగేరి సిపిడబ్ల్యుఎస్ నుండి తాగునీటి సమస్యలపై ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండ చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, తహాశీల్దార్ సతీష్, డిప్యూటీ ఇంజనీర్ మల్లికార్జున, ఏఈ రామలీల, చేతన్ ప్రియ, విఆర్ఓ నాగరాజులు పాల్గొన్నారు.



# మరణ మృదంగం..!

- ప్రైవేటు వైద్యంలో తీవ్ర నిర్లక్ష్యం
- బేరసారాలతో సరిపెట్టుకుంటున్నారా..?
- తూతూ మంత్రంగా విచారణలు
- షోకాజ్ నోటీసులతో సరిపెడుతున్నారా..?
- కన్నెత్తి చూడని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారులు

"ఆస్పత్రికి వెళితే క్షేమంగా ఇంటికి తిరిగొస్తారన్న గ్యారెంటీ లేదు..వైద్యం కోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా..భరోసా ఇచ్చేవారు లేరు. ఎమ్మిగనూరులో ప్రైవేటు వైద్యం పూర్తిస్థాయి వ్యాపారంగా మారింది. డబ్బులు దండుకోవడం తప్ప..ప్రాణాలు కాపాడటంపై ఏమాత్రం శ్రద్ధ పెట్టడం లేదు. ఇటీవల జరిగిన ఘటనలు వైద్యంలో నిర్లక్ష్యాన్ని కళ్లకు కడుతోంది. బాధితులు ఆందోళనకు దిగితే.. బేరసారాలకు దిగుతున్నారు. విచారించి చర్యలు తీసుకోవాల్సిన వైద్య, ఆరోగ్య శాఖాధికారులు తమవంతుగా సహకరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా ప్రాణాలకు విలువ లేకుండా పోతుందని భాదితులు వాపోతున్నారు.ఇంత జరుగుతున్నా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి"

**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

ప్రైవేటు ఆస్పత్రులు ప్రాణాలను బలితీసుకుంటున్నా.. జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. వైద్య,ఆరోగ్యశాఖ అధికారుల తీరూ ఇలానే ఉంది. వివాదాస్పదన ఘటన జరిగినప్పుడు ఆస్పత్రుల వద్ద కొందరు గద్దల్లా వాలిపోతున్నారు. ఆ సమయంలో మీడియా ముందు ఎవరినీ వదలం..కఠిన చర్యలు తీసుకుంటాం అని బీరాలు పలుకుతారు. ఆ తరువాత బేరాలకు లొంగుతున్నారనే విమర్శలు ఉన్నాయి. షోకాజ్ నోటీసులకు పరిమితమౌతున్నారు. రెండు, మూడు రోజుల తర్వాత ఎవరైనా అడిగితే..షోకాజ్ నోటీసుకు సమాధానమిచ్చారు.. సమగ్ర విచారణ జరుపుతాం అని అంటారు. ఇంకాస్త గట్టిగా అడిగితే..పై స్థాయి అధికారులకు నివేదిక పంపాము..మా చేతుల్లో ఏమి లేదు అంటూ చేతులు ఎత్తేస్తారు. ఆ నివేదికలు ఏమౌతాయో, చర్యలు ఎందుకు తీసుకోరో ఎవరికీ అర్థం కాదు..కానీ లోపాయికారీగా ఏవో ఒప్పందాలు జరిగే ఉంటాయని, భారీగా డబ్బులు చేతులు మారాయనే ఆరోపణలు వస్తున్నాయి. చాలా కేసులో డాక్టర్లకు క్లీన్ చిట్ ఇస్తుంటారు. అలాంటప్పుడు మరణం ఎందుకు సంభవించింది అన్న ప్రశ్నకు సమాధానం ఉండదు. ఏదో చెప్పి దాటవేస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.



**- ఈ పాపం ఎవరిది..?**

ప్రైవేటు ఆస్పత్రులలో చికిత్స పొందడం సామాన్యులకు భారంగా మారిపోయింది. చిన్న, పెద్ద రోగం అనే తేడాలేదు. ఆస్పత్రికి వెళితేచాలు స్కానింగ్‌లు, చికిత్సలు పేర్లతో బాధితులను పిండుతున్నారు. అయినవారి ప్రాణాలను కాపాడుకునేందుకు పేద, మధ్యతరగతివారు ఆస్తులను అమ్ముకుంటారు. దొరికిన చోటల్లా అప్పులు చేస్తారు. అస్పత్రులు అడిగినంత డబ్బు కడుతున్నారు. కొందరు బతికి బయట పడినా, అప్పుల నుండి కోలుకోవడం కష్టమౌతోంది. మరికొందరు ఎంత ఖర్చు చేసినా..వైద్యుల నిర్లక్ష్యానికి ప్రాణాలు కోల్పోతున్నారు.బాధిత కుటుంబాలు మనిషిని, ఆస్తులను పోగొట్టుకుంటున్న ఈ పాపం ఎవరిది..? అంటున్నారు ప్రజలు.

• వివరాలు 2లో

# సెంట్రల్ స్కూల్‌కు.. అవసరమైన వసతులు

**: మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

నగరంలోని కేంద్రీయ విద్యాలయ్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని కేంద్రీయ విద్యాలయ్ లో విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశాన్ని కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ఈ విద్యా సంవత్సరంలో జరిగే 10వ, 12వ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధ్యాపకులకు సూచించారు.. కేంద్రీయ విద్యాలయ్ లో విద్యను అభ్యసించే విద్యార్థులకు విద్యతో పాటు అన్ని మౌలిక వసతులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా విద్యార్థుల కోసం పాఠశాల గ్రౌండ్ లో వాలీబాల్ కోర్టు, స్కేటింగ్ కోర్టు, క్రికెట్ ప్రాక్టీస్ కు సంబంధించి ఏర్పాటు చేసేందుకు తగిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయ్ ప్రిన్సిపల్ పాయల్ ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యాలయ ప్రగతికి మేనేజ్మెంట్ కమిటీ అందిస్తున్న సహకారం విలువైనదని ప్రశంసించారు.. తమ కేంద్రీయ విద్యాలయ్ పియం శ్రీ పథకం కింద ఎంపిక అయిందని తెలిపారు.. పాఠశాల ప్రగతి గురించి ప్రిన్సిపల్ కమిటీ సభ్యులకు పిపిటి ద్వారా వివరించారు. తొలుతగా కేంద్రీయ విద్యాలయానికి చేరుకున్న చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ కు విద్యాలయ్ ఎన్సిసి స్కౌట్స్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసరెడ్డి, పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సి. శ్రీనివాసరావు, కేంద్రీయ విద్యాలయ్ సిబ్బంది ఆంజనేయులు, హిమబిందు, నూర్ బాషా, షేక్షావలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# ఒక వాట్సాప్ వీడియోతో చెత్త సమస్యను పరిష్కరించిన బీసీ ఇందిరమ్మ

**సంక్రాంతిలోగా బనగానపల్లెలో పూర్తిగా ప్లాస్టిక్‌ను లేకుండా చేసి క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి ఎంత పట్టుదలగా ఉన్నారో ఈ చిన్న సంఘటన నిరూపించింది. ఇప్పటికే నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, గ్లాస్‌లు, ఇతరత్రా ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా కిరాణ, క్లాత్, మెడికల్, హోటళ్ల యజమానులను ఒప్పించడమే కాకుండా బనగానపల్లెలో వాడవాడలా చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.**

**బనగానపల్లె, డిసెంబర్17, ప్రభాతవార్త:**

బీసీ ఇందిరమ్మ గత నెల రోజులుగా చేస్తున్న ప్రచారంతో బనగానపల్లె ప్రజల్లో మార్పు మొదలైంది. వ్యాపారాల్లో మాత్రమే కాకుండా సామాన్య ప్రజల్లో సైతం ప్లాస్టిక్ వాడకాన్ని మానివేయడంతోపాటు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నా ఆలోచన మొదలైందన్నారు. ఈ మేరకు ఏ ప్రాంతంలో చెత్త కనిపించినా బీసీ ఇందిరమ్మకు ఫోటోలు, వీడియోల ద్వారా తమ సమస్యను వివరిస్తున్నారన్నారు. తాజాగా పోలీస్ క్వార్టర్స్ గ్రౌండ్ వద్ద చెత్తాచెదారం నిండి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండడంతో స్థానిక మహిళలు ఓ వీడియో తీసి బీసీ ఇందిరారెడ్డికి పంపించడం జరిగిందన్నారు. ఈ వీడియో చూసిన వెంటనే స్పందించిన బీసీ ఇందిరారెడ్డి మంగళవారం ఆ ప్రాంతంలోని చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేయించారు. బనగానపల్లెలో ఎక్కడ ఎవరికి ఏ సమస్య ఉన్నా ఒక్క ఫోన్‌కాల్, వాట్సప్ ద్వారా అందుబాటులో ఉంటానని తెలిపారు. సంక్రాంతిలోగా బనగానపల్లెను ప్లాస్టిక్ రహితంగా, క్లీన్ అండ్‌గ్రీన్ గా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరు సహకరం అందించాలని ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి పిలుపునిచ్చారు.




# గుట్టు రట్టైన.. ప్రేమ వ్యవహారం..!

- ప్రియుడి పైముగ్గురు వ్యక్తులు వేట కొడవళ్లతో దాడి
- పారిపోయిన ప్రియురాలు
- తీవ్ర రక్తగాయాలతో ఆసుపత్రికి తరలింపు

**గోనెగండ్ల డిసెంబరు 17 ప్రభాతవార్త**

రెండేళ్లుగా ప్రియుడు,ప్రియురాలి మధ్య గుట్టుగా సాగిన ప్రేమ వ్యవహారం మంగళవారం గుట్టురట్టైంది.ప్రేమ వ్యవహారం తెలుసుకున్న ప్రియురాలి బంధువులు ముగ్గురు వేటకొడవళ్లతో దాడి చేసిన పంఘటన జరిగింది. ఎమ్మిగనూరుకు చెందిన అరవిందు అనే యువకుడు ప్రవేట్ డిగ్రి చేస్తున్నాడు.ఆ యువకుడు గత రెండేళ్లుగా ఇక యువతిని ప్రేమిస్తున్నాడు.ఇద్దరి మధ్య గత కొంతకాలంగా ప్రేమ వ్యవహారం సాగుతుంది. అయితే అమ్మాయి ప్రవర్తనలో అనుమానం రావడంతో ఆమె కుటుంబసభ్యులు ఎక్కడికి వెలుతుంది.ఎవరితో ఫోన్‌లో మాట్లాడుతుందనిఆరా తీశారు.అసలు విషయం పసిగట్టారు.కాగా మంగళవారం అరవిందు,ప్రేమించిన ఆయువతి కలిసి ఇద్దరు గాజులదిన్నె ప్రాజెక్టు దగ్గర ఉన్న ఎల్లెల్సీ కాలువ పరిసరాలలోకి వచ్చారు.అక్కడ రహస్య ప్రదేశంలో ఉండగా వారిని వెంబడించిన గుర్తతెలియని ముగ్గురు వ్యక్తులు ప్రేమజ ంటపై వేట కొడవళ్లతో దాడి చేశారు.ఈదాడిలో యువతి పారిపోయింది. అరవిందు పై కొడవళ్లతో దాడి చేశారు.ఈ దాడి చేసే సమయంలో అరవిందు కాపాడండి అంటు కేకలు వేశాడు.దీంతో కాలువ దగ్గర విత్తనాలు విత్తుతున్న రైతులు దాడికి పాల్పడిన వారిపై రాళ్లతో దాడులు చేయడంతో దాడికి పాల్పడిన ముగ్గురు భయపడి పారిపోయారు.ఈ దాడిలో అరవిందుకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. రైతులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలంకు వెళ్లి గాయాలపాలైన అరవిందు చికిత్స నిమిత్తం కర్నూలు అసుపత్రికి తరలించారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.



# 1600లీటర్ల బెల్లం..ఊట ధ్వంసం..!

**బనగానపల్లె, డిసెంబర్17, ప్రభాతవార్త:**

బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండల పరిధిలోని కొండమనాయునిపల్లె, పిక్కిల్లపల్లితండా గ్రామాల అటవీ ప్రాంతంలో 1600లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు బనగానపల్లె ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వర్ధనాదేవి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వర్ధనాదేవి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు కొండమనాయునిపల్లె, పిక్కిల్లపల్లితండ్రా గ్రామాల అటవీ ప్రాంతాల్లో నాటుసారా స్థావరాల పై బనగానపల్లె ఎక్సైజ్ ఎస్ఐ కమలాకర్ సిబ్బంది, కోవెలకుంట్ల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సందీప్, వారి సిబ్బందితో కలిసి దాడులు చేయడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో సారా తయారికి సిద్ధం చేసిన రెండు బట్టీల్లో ఉన్న 1600లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశామని అలాగే సారా తయారికి ఉపయోగించే సామాగ్రిని ధ్వంసం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. సారా తయారీదారులు తమ పద్ధతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాటుసారా కలిగి ఉండిన, అమ్మినా, రవాణా చేసినా వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాటుసారా, అక్రమ మద్యం గురించి నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ సెల్:8008828467 లేదా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సెల్:9440902589లకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. నాటుసారా నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఎక్సైజ్ అధికారులకు సహకరించి నాటుసారారహిత గ్రామాలుగా తీర్దిదిద్దేందుకు ముందుకురావాలని ఆమె కోరారు.



## గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి రెండ జతల దుస్తులు పంపిణీ చేసిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్17, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు మరియు స్వచ్ఛభారత్ సిబ్బందికి, ఆఫీస్ సిబ్బందికి దాదాపు 121 మందికి ఒక్కొక్కరికి రెండు జతల దుస్తులు, రెండు టవాళ్ల చొప్పున రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేసే సేవలు మరువలేనివని కొనియాడారు. అదే విధంగా బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఇందుకు స్పందించిన పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ 2014 నుండి 2019 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న బీసీ జనార్ధన్‌రెడ్డి దుస్తులను ఇవ్వడం జరిగిందని తరువాత వచ్చిన ప్రభుత్వం ఇవ్వలేదని మళ్లీ ఇప్పుడు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి యూనిఫామ్ ఇవ్వడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో సతీష్ కుమార్‌రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కైప రఘునాథరెడ్డిని అభినందించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్17, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని కైప గ్రామానికి చెందిన టీడీపీ యువనాయకుడు మొదుళ్ల రఘునాథరెడ్డి మంగళవారం బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన ఎస్సార్బీసీ డీసీ-4 ఎలక్షన్ నందు ప్రెసిడెంట్‌గా రఘునాథరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మొదుళ్ల రఘునాథరెడ్డి బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన రఘునాథరెడ్డిని బీసీ రాజారెడ్డి ప్రత్యేకంగా అభినంది హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశేఖర్‌రెడ్డి, కైప టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌడేశ్వరిమాత ఆలయానికి రూ.25వేలు విరాళం

**బనగానపల్లె, డిసెంబర్17, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి నంద్యాల వాస్తవ్యులు హేమ వినీసా వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25వేలు విరాళాన్ని మంగళవారం అందజేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిలకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కామేశ్వరమ్మ, పి.వి.కుమార్‌రెడ్డిలు దాత కుటుంబ సభ్యులను ఆలయం తరుపున తగిన విధంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. వారికి అర్చకులు వేదపండితులు అమ్మవారి తీర్థప్రసాదాలను వేద ఆశీర్వచనాలుఆ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నంద్యాల టెక్కె, 17 డిసెంబరు, ప్రభాతవార్త:** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉండవచ్చని నంద్యాల జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు తెలిపారు. మంగళవారం మసీదుపురంలో డెంగ్యూ కేసు నమోదైనట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి డీఎంఓ గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశీలించి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో పీడీపీ సర్వే మరియు ఐఎస్ఎస్ ద్వారా డెంగ్యూను ధృవీకరించినట్లు డీఎంఓ కామేశ్వరరావు తెలిపారు.

## విఆర్ఓ శ్రీనివాసులు మృతి బాధాకరం

**తుగ్గలి, డిసెంబరు 17, ప్రభాతవార్త :** తుగ్గలి మండలం రామకొండ విఆర్ఓగా పనిచేస్తున్న శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మంగళవారం డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది పగిడిరాయి గ్రామంలో ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. విఆర్ఓ శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. మట్టి ఖర్చులకు ఎంపిడిఓ కార్యాలయం నుండి రూ.25వేలను, రెవెన్యూ కుటుంబ సభ్యుల నుండి రూ.50వేలను డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, పంచాయతీ సెక్రటరీ రాజు నాయక్‌ల చేతుల మీదుగా ఆయన భార్యకు అందచేయడం జరిగిందని తెలిపారు.

## వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను కలిసిన ఎల్లార్తి మల్లికార్జున

**హొళగుంద, డిసెంబరు 17, ప్రభాతవార్త**

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా విజయవాడలో బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ అజీజ్‌ను ఆలూరు టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎల్లార్తి అర్జున్ మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లార్తి దర్గా అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. త్వరలో ఎల్లార్తి దర్గాను సందర్శిస్తానని తెలియజేసినట్లు తెలిపారు.

## 5వ వార్డు నందు స్పీడ్ బ్రేకర్ మరమత్తు చేయాలి

**హొళగుంద, డిసెంబరు 17, ప్రభాతవార్త**

5వ వార్డు నందు పెద్దమసీదు వెనకాల స్పీడ్ బ్రేకర్ చాలా ఎత్తుగా ఉండటం వలన వాహనాలు రాక పోకలకు చాలా ఇబ్బందికరంగా ఉందని వెంటనే మరమత్తులు చేయాలని ఎస్‌డిపిఐ అధ్యక్షులు వాజిద్, కార్యదర్శి మైఫుస్, అబ్రార్, కైఫ్, ఆరిఫ్, ఇస్మాయిల్‌లు కోరారు. మంగళవారం సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ వాహనం ఆ స్పీడ్‌బ్రేకర్ దాటి వెళ్లడం లేదని అలాగే కార్లు కూడా తిరుగులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. పలుమార్లు వాహనాలు స్పీడుబ్రేకర్ నందు ఇరుక్కుపోవడం కూడా జరిగిందన్నారు. అందువల్ల అక్కడ వీధి ప్రజలు స్పీడ్ బ్రేకర్ దగ్గరే వాహనాలు నిలబెట్టి అక్కడికే వెళ్లి నిత్యావసర సరుకులను తీసుకోవడం జరుగుతందన్నారు. కావున ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే బ్రేకర్‌కు ఇరువైపులా కాంక్రీట్ వేసి వాహనాలు తిరుగుటకు అనుకూలంగా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## తెలుగు గంగ డిస్ట్రిబ్యూటరీ 8వ అధ్యక్షురాలిగా షజ్ఞారెడ్డి

**చాగలమర్రి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** చాగలమర్రి మండలం తెలుగుగంగ ఆయకట్టు రైతుల నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ 8వ అధ్యక్షురాలిగా వైవి షజ్ఞారెడ్డి, ఉపాధ్యక్షులుగా పేమిరెడ్డి సంజీవరెడ్డి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆయకట్టు రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటు వారికి ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటామని నిర ంతరం రైతుల సంక్షేమం కోసం కృషిచేస్తామన్నారు. ఈ అవకాశం ఇచ్చిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు, నియోజకవర్గ టిడిపి నాయకులు, పాల ప్రసిడెంట్ జగత్ విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రామ్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మద్దికెరలో సుస్థిర అభివృద్ధిపై శిక్షణా తరగతులు

**మద్దికెర, డిసెంబరు 17, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలోని ఎంపిడిఓ కార్యాలయం నందు రెండ్రోజుల పాటు సుస్థిర అభివృద్ధిపై శిక్షణ తరగతులను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ కొండయ్య, ఈఓపిఆర్‌డి మద్దిలేటి స్వామిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిప్పగిరిలో టిడిపి సభ్యత్వం ముమ్మరం

**చిప్పగిరి, డిసెంబరు 17, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన చిప్పగిరిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతిల ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదు ముమ్మరం చేశారు. మంగళవారం చిప్పగిరిలో టిడిపి యువ నాయకుడు కొండా రామాంజనేయులు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ప్రతి ఇంటికి తిరిగి సభ్యత్వం చేపట్టారు. సభ్యత్వం చేయడం ద్వారా వారి కుటుంబానికి కలిగే ప్రయోజనాలను కూడా కుటుంబ సభ్యులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు కొండా రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు మొదలయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. సిఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, నియోజకవర్గంలో టిడిపి పనితీరును తెలుసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారానే రాష్ట్రం అభివృద్ధి అని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు యువత, మహిళలు, రైతులు, కుల మతాల వారిగా వారి వారి కార్పొరేషన్లకు నిధులను కేటాయించి వారి అభివృద్ధికి కృషిచేస్తున్నాడని పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గంలో కి.శే వైకుంఠం శ్రీరాములు కుటుంబానికి ఎంతో ఆదరణ ఉందని గుర్తు చేశారు. వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి దంపతుల ఆదేశాల మేరకు టిడిపి పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. వైకుంఠంతోనే ఆలూరు అభివృద్ధి సాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

**కర్నూలు విద్య, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

ఓర్వకల్లు జాతీయ రహదారి వద్ద ప్రమాదానికి గురయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. మంగళవారం ఏపీ మోడల్ స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థుల ఆటోను లారీ వద్ద గుద్దడంతో విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, నగర ఉపాధ్యక్షులు అర్యన్ చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి విద్యార్థులకు యాక్సిడెంట్ కావడం చాల బాధకరమని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అరెస్టుచేసి విద్యార్థుల కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఓర్వకల్లు హైవే ఇరువైపులా సర్వీసురోడ్డు వేసి ఇలాంటి ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మరణ మృదంగం..!

**(మొదటి పేజీ తరువాయి ) : - చర్యలు ఏవి..?**

ఎమ్మిగనూరు పట్టణంలో సైతం ప్రైవేటు వైద్యం పద్ధతిగా సాగడం లేదు. ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. శస్త్ర చికిత్సలు, అనస్తీషియా, ఔషధాల వినియోగంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అనుభవం, అర్హత లేనివారు చికిత్సచేస్తున్నారు. సంతాన సాఫల్య చికిత్సలో మరణం సంభవించడానికి అనస్తీషియా పరిమితికి మించి ఇవ్వడమే కారణమన్న ఆరోపణలు వచ్చాయి. కానీ నిజాలను బయట పెట్టేదెవరు..? తీవ్ర రక్తస్రావంతో ప్రసవానంతరం మహిళ మరణించడానికి వైద్యంలో నిర్లక్ష్యమే కారణమని స్పష్టంగా అర్థమౌతోంది. అయినా ఆస్పత్రిపై చర్యలు ఏవి..? ఆదేవిధంగా సోమప్ప సర్కిల్ నందు ఓ వైద్యుడు నిర్లక్ష్యం వల్ల శిశువు మరణం విషయంలోనూ ఎనెన్నన్నో అనుమానాలు..బాదితులు ఆ సమయంలో ఆందోళనకు దిగడం..అధికారులు బీరాలు పలకడం మినహా..పటిష్టమైన చర్యలు లేవని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. బాధ్యులకు శిక్ష పడింది లేదు..ఇలాగైతే వైద్యం ఎలా బాగుపడుతుంది..?అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

**- నెలరోజుల పాటు సెలవుల్లో ఉన్నా..డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ సత్యవతి**

ఎమ్మిగనూరు ప్రైవేట్ వైద్యశాలలో మృతి చెందిన సంఘటలనపై పూర్తి స్థాయిలో విచారణ చేసి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు నివేదిక పంపడం జరిగింది. ప్రైవేట్ వైద్యశాలలపై చర్యలు తీసుకునే అధికారం నాకు లేదు. విచారణ చేసి నివేదిక పంపడం మాత్రమే నాబాద్యత, నివేదిక అనంతం జిల్లా అధికారులు ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంది. నెలరోజుల పాటు సెలవుల్లో ఉన్న పూర్తి వివరాలు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులతో తెలుసుకోవాలని వివరణ ఇచ్చారు. దీంతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని వివరణ కోరేందుకు పలుమార్లు సెల్:-9849902409 నెంబర్‌కు చెయ్యగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఫోన్ లిఫ్ట్ చేయ్యలేకపోయారు.

## క్యాన్సర్ నివారణ యూనిట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**నంద్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** క్యాన్సర్ నివారణ యూనిట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఆర్ వెంకటరమణ అన్నారు. ఆయన మంగళవారం నంద్యాల సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి నందు క్యాన్సర్‌నివారణ యూనిట్‌ను జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.జఫ్రుల్లా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జిలాని చేతులమీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం మరియు గురువారం ఓపినం.222 నందు ప్రత్యేక డాక్టర్ల ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అయితే ఆసుపత్రి నందు తగిన చికిత్స నిమిత్తం పంపడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి ఆసుపత్రి నుంచి అనుమానిత క్యాన్సర్ కేసులను పైన తెలిపిన దినాల్లో పంపాలని కోరారు. ఈఅవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలు పరిష్కరించండి

**నంద్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాలో గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 32 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని గిరిజన గురుకుల పాఠశాలల్లో 10-15 సంవత్సరాల నుండి అవుట్‌సోర్సింగ్ విధానంలో గిరిజన విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. అయితే విద్యాబుద్దులు నేర్పే ఉపాధ్యాయులకు జీతాలు పెంచక అతి తక్కువ జీతాలు రూ.10,900లతో జీవనం సాగిస్తున్నారు. పెరిగిన ధరలతో కుటుంబ పోషణ భారమయిందని జిల్లా కలెక్టర్ ద్వారా తమ సమస్యను విద్యాశాఖ మంత్రి మరియు గిరిజన శాఖ మంత్రికి తమ న్యాయమైన సమస్యలు అవుట్‌సోర్సింగ్ విధానం నుంచి కాంట్రాలక్టులకు మార్పుచేయాలని 2022 పిఆర్సీ ప్రకారం జీతాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లా అధ్యక్షులు ఎం రవీంద్రనాయక్ పాణ్యం, మహానంది గిరిజన గురుకుల అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిసిసి పదవితో రైతులకు న్యాయం చేయాలి

**- టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి**

**మాధవరం(మంత్రాలయం), డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

నూతనంగా ఎన్నికైన డిసిసి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైనవారు తమ పదవిని వినియోగించుకొని రైతులకు న్యాయం చేయాలని టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం నూతనంగా ఎన్నికైన డిసిసి అధ్యక్షులు జంపాపురం అనంతసేనారెడ్డి, మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన అడివమ్మగారి వెంకటరాముడిని మాధవరం గ్రామంలో ఘనంగా సన్మానించారు. వీరికి రాఘవేంద్రరెడ్డి దుశ్శాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ రైతులకు సేవచేసే భాగ్యం కలిగించినందుకు ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, తోవి రామకృష్ణ, నాడిగేని అయ్యన్న, రచ్చుమర్రి నరసింహులు, పోలిశివ, పోలి వీరేష్, హుసేని, డీలర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్ సమస్యలు పరిష్కరిస్తాం

**- బిసి సంక్షేమ జిల్లా అధికారిణి వెంకటలక్ష్మి**



**మంత్రాలయం, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఉన్న బిసి హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని బిసి సంక్షేమ జిల్లా అధికారిణి వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం సబ్‌కలెక్టర్ ఆదేశాల మేరకు బిసి హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులు హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. ఇందులో భాగంగా అధికారిణి హాస్టల్‌ను తనిఖీ చేశారు. హాస్టల్ విధ్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారిణి మాట్లాడుతూ ముఖ్యంగా హాస్టల్‌లో తాగునీటి సౌకర్యం లేనట్లు గుర్తించారు. ఆహారం మెనూవిధానం, విద్యుత్ సౌకర్యం, హాస్టల్‌కు ప్రత్యేక ట్యూటర్‌ను నియమించాలని ఆమె దృష్టికి తెలియజేశారు. వెంటనే మోటర్‌కు మరమ్మతులు చేయించి నీటి సరఫరా చేయించారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సంక్షేమ అధికారి ఆంజనేయులు, ఈఓ నాగరాజు, వార్డన్ గోపాల్. పిడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా మిక్కిలినేని వెంకట శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక

**హొళగుంద, డిసెంబరు 17, ప్రభాతవార్త**

డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా మిక్కిలినేని వెంకట శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శైలేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సంఘం ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఉదయం మండల కేంద్రంలో మండల అభివృద్ధి అధికారి కార్యాలయం నందు జరిగిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా ఎల్ఎల్‌సి దిగువ కాలువ హొళగుంద సెక్షన్ 4 అధ్యక్షునిగా ఎన్నికైన మిక్కిలినేని వెంకట శివప్రసాద్ డిస్ట్రిబ్యూటరీ కమిట చైర్మన్-1గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. డిసి 1 పరిధిలోని హాలహర్వి మండలం జె హోసళ్లి, బల్లూరు, హొళగుంద 1,2, గజ్జహళ్లి, ఆదోని మండలం సంతెకూడ్లూరు పెద్దహరివాణం, కౌతాళం మండలం రౌడూరు గ్రామాల టిసి అధ్యక్షులకు ఎన్నికలు నిర్వహించగా మిక్కిలినేని శివప్రసాద్‌ను చైర్మన్‌గా, గూళ్యం గ్రామానికి చెందిన పూజారి మల్లన్న వైస్ చైర్మన్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకునేందుకు అహర్నిషలు కృషి చేస్తానని నాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన రైతాంగానికి రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ ఈశ్వర్, టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్ తనయుడు గిరిమల్లేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ రాజాపంపన్నగౌడ్, బాబి, మండల కన్వీనర్ తుంబళం తిప్పయ్య, సీనియర్ నాయకులు పంపాపతి, హువ్వలూరు కాడసిద్దప్ప, మురళీధర్, అబ్దుల్ సుభాన్, డిఎస్ భాష, తోక వెంకటేష్, ఆదోని టిడిపి నాయకులు సతీష్, గోపాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలో రాజీపడొద్దు

**పాములపాడు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** పాములపాడు మండలం కేంద్రంలో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను డిఈ ధనిబాబు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతలో రాజీపడోద్దని పేర్కొన్నారు. ఏమాత్రం నాణ్యత లోపించినా బిల్లు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట జేఈ రాఘవేంద్ర ప్రసాద్, మేకల రాజేశేఖర్, నబిలు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు భాగస్వాములు అవ్వాలి

**కర్నూలు హాసిటల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

పర్యావరణ పరిక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఇండియా కర్నూలు సెంటంర ఇంచార్జీ చంద్రశేఖర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావులు అన్నారు. మంగళవారం జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ అవరణ నుండి మినిస్ట్రిటి అఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, కర్నూలు సాయి సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా సైక్లింగ్ కార్యక్రమాన్ని అల్ ఇండియా పోలీస్‌రోయింగ్ పోటీలలో మెడల్ సాధించిన చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మినిస్ట్రిఅఫ్ యూత్ అఫైర్స్ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా ట్యూస్డేడే కార్యక్రమాన్ని రూపొందించారని అందులో భాగంగా కర్నూలులో పర్యావరణకు పరిరక్షించేందుకు సైక్లాతాన్ ర్యాలీ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి డా.రుద్రారెడ్డి, హ్యాండ్ బాల్ శిక్షకులు జిథిన్‌సింగ్, ట్రైకావ్యాండో శిక్షకుడు కార్తీకేయ, డిఎస్ఏ శిక్షకులు కాశీరావు, యూసుఫ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం ఎంతగానో ఉపయోగం

**వెలుగోడు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోపడుతుందని ఏవో పవన్ కుమార్ అన్నారు. వెలుగోడు పట్టణంలో మంగళవారం జమ్మీనగర్ తాండలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులు తగ్గి అధికోత్పత్తి సాధించవచ్చన్నారు. అలాగే పొలంలో ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు అధారిత ఎరువులు మాత్రమే వాడడం వల్ల లాభసాటి వ్యవసాయం చేయవచ్చన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలోని మినుము పంటను పరిశీలించి రాత్రి వేళ తక్కువ ఉష్ణోగ్రత ఉన్నందువల్ల మంచుకు తెగులు విపరీతంగా సోకే అవకాశం ఉన్నందున సస్యరక్షణచర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్‌కుమార్‌రెడ్డి, సుధారాణి, వ్యవసాయ సహాయకులు రామకృష్ణ, నాగమణి పలువురు రైతులు పాల్గొన్నారు.

## కిసాన్ మేళాను విజయవంతం చేయండి

**వెలుగోడు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో బుధవారం నిర్వహిస్తున్న కిసాన్ మేళాను రైతులు విజయవంతం చేయాలని ఏవో పవన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ మేళాకు వ్యవసాయ పరిశోధన స్థానంలో నిర్వహించే రాష్ట్ర మంత్రులతో పాటు వ్యవసాయ నిష్ణాతులైన సాంకేతిక నిపుణులు పాల్గొంటారని రైతులు భారీగా తరలివచ్చి తమ సమస్యలను వారి ముందు వివరిస్తే దానికితగిన పరిష్కారాలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శనగలో మొదులు తెగులను నివారించుకోండి

**కోవెలకుంట్ల, డిశంబరు 17, ప్రభాతవార్త**

రబీలో సాగు చేసిన శనగ పంటను మొదలు కుళ్లు తెగులు ,వేరుకుళ్లు తెగులు అశించి అక్కడక్కడ మొక్కలు చనిపోతున్నాయని వాటిని నివారి ంచుకోవాలని ఎఓ నిరంజన్ యాదవ్ చెప్పారు. మంగళవారము మండల పరిదిలోని బిజినవేముల గ్రామంలో పొలంల పిలుస్తు కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎఓ మాట్లాడుతూ రైతుల రబీలో సాగు చేసిన శనగ పంటలో మొదులుకుళ్లు, వరుకుళ్లు తెగుగుల అశించిందని దీనిని రైతులు జాగ్రత్తగా నివారించుకోవాలని చెప్పారు. గత వారం పదిరోజు క్రితము కురిన వర్షాల వల్ల ఈ తెలుగు సంభవించిందని ఎఓ చెప్పారుచ, దీనిని నివారన ఉ సాపఖ పొడరు గాని హెక్స కోనజోల గాని మందులు కలిపి పిచికారి చేసుకుని తెగులు వ్యాప్తి చెందకుండా అరికట్టడానికి వీలు కలుగుతుందని చెప్పారు. తెలుగు సోకిన మొక్కలు పీకి వేసి అప్రదేశంలో సాఫ్ పొడరు కలపిన నీళ్లను భూమిలో పోయడము వలన తెగులు వ్యాప్తి తగ్గించ కోవచ్చు అన్నారు. అలాగే ర్వత కలిగినప కౌలు రౌఐతులు బ్యాంకులనుప సంప్రదించి పంటలపై పంట రుణాలు పొందవచ్చు ని చెప్పారు. కంది వేసిప రైతులు రైతే సేవా కేంద్రాన్నిసంప్రదించి మద్దత్తు ధరతో ప్రభుత్వం కందులు కొనుగోలు చేయచునక్నది కావున రిజస్టేషనప్ చేసుకోవాలని చెప్పారు.

## ఆత్మకూరు ఆర్యవైశ్య నూతన అధ్యక్షులుగా నరహరి సత్యనారాయణ

**: హర్షం వ్యక్తంచేసిన పలువురు ప్రముఖులు**



**ఆత్మకూరు, డిసెంబర్17, ప్రభాతవార్త:** ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా నరహరి సత్యనారాయణను మంగళవారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టడంతో జిల్లా సంఘం అధ్యక్షులు ఆర్యవైశ్య నాయకులు పెద్ద ఎత్తున్న పలువురు పూలమాలతో శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నరహరి సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి సేవలు అందించే విదంగా పదవి అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘంను అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. పట్టణంలో అందరితో కలసి మెలసి ఉండి నాపై నమ్మకం ఉంచి బాధ్యతమైన పదవిని అప్పగించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం నాయకునిగా ఎంపిక కావడంపై పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## హైందవ కమిటీ ర్యాలీ విజయవంతం



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మంగళవారం నందికొట్కూరు పట్టణంలో హైందవ కమిటీ తలపెట్టిన ర్యాలీ విజయవంతం అయింది. హైందవ కమిటీ సభ్యులు ఇచ్చిన పిలుపు మేరకు పట్టణ ప్రజలు ఈ ర్యాలీకి భారీ ఎత్తున హాజరై హిందువులకు రక్షణ కల్పించాలంటూ డిమాండ్ చేశారు. స్థానిక సుంకులమ్మ గుడి నుంచి భారీ ర్యాలీగా వెళ్లి పటేల్ సెంటర్‌లో నిర్వహించారు. హిందువులపై ఎక్కడా దాడులు జరుగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని నినదించారు. ఈ కార్యక్రమంలో హైందవ కమిటీ సభ్యులు మోహన్, వీరన్న, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కళ్యాణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శనగపంట సాగులో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లావ్యవసాయాధికారి పి.యల్.వరలక్ష్మి**



**వెల్దుర్తి, డిసెంబర్7, ప్రభాతవార్త :** శనగపంట సాగులో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి పి.యల్.వరలక్ష్మి అన్నారు. పుల్లగుమ్మిలో మంగళవారం మండల వ్యవసాయాధికారి (ఏఓ)అక్బర్‌బాష అధ్యక్షతన రైతుసేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపెద్దలు, తెదేపా నాయకులు మురసాని నాగేశ్వరరెడ్డి, మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, సర్వేయర్ హేమంత్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయశాఖ అధికారులు సమగ్ర పోషక యాజమాన్యం ద్వార అవసరం మేరకు ఎరువులు వాడాలి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం కందిపంటను పరిశీలించారు. కంది పంట నూర్పిడి జరుగుతున్నందున రైతులు మార్క్‌ఫెడ్ ద్వార మార్కెట్‌ధరపై కొనుగోలు చేయుటకు గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని రైతులను జిల్లావ్యవసాయాధికారి కోరారు. శనగపంటలో తెగులు నివారణకు హెక్సాకొనజోల్ ఎకరానికి 400 ఎంఎల్ చొప్పున పిచికారి చేయాలన్నారు. శనగపంటలో శనగపచ్చపురుగు నివారణకు నోవాల్యూరాన్ 200 ఎంఎల్(లేదా)స్పైనోసాడ్ 70 ఎంఎల్(లేదా)ఇండోక్సాకార్బ్ 200 ఎంఎల్(లేదా) క్లోరంత్రానిల్లిప్రోల్ 60 ఎంఎల్ ఎకరానికి చొప్పున వేపనూనెను లీటర్ నీటికి 5 ఎంఎల్ చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యవసాయాధికారి పి.యల్.వరలక్ష్మి, గ్రామపెద్దలు, తెదేపా నాయకులు మురసాని నాగేశ్వరరెడ్డి, మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఏఓ అక్బర్‌బాష, మండల సర్వేయర్ హేమంత్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్.స్వాతి, రైతుసేవా కేంద్రం సిబ్బంది నవ్య, జ్యోతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అద్యక్షురాలు షర్మిల పుట్టినప రోజు వేడుకలు



**కోవెలకుంట్ల, డిశంబరు 17, ప్రభాతవార్త**

రాష్ట్రపిసిసి అద్యక్షురాలు వైయస్ షర్మిలా పుట్టిన రోజు వేడుకలు కోవెలకుంట్ల పట్టణంలో బనగానపల్లె కాంగ్రెస్ పార్టి ఇంచారిజ బాలుయాదవ్ ఘనంగా నిర్వహించారు. ఏపి పిసి అద్యక్షురాలు వైయస్ షర్మిలా పుట్టిన రోజును పురస్కరించుకుని నియోజక వర్గ కాంగ్రెప్ పార్టి ఇంచార్జి బాలుయాదవ్ బారీ కేక్ ను కట్ చేశారు అనంతరము ప్రభుత్వం అసుపత్రి నందు రోగులకు బాలింతలకు బ్రెడ్లు, పాలు, పండ్లను పంపినీ చేశారు ఈయన వెంట కాంగ్రెస్ నాయకులు పాపయ్య, ఓబులేసు తదితరుతు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘం డీసీ అధ్యక్షుడిగా అనంతసేనారెడ్డి ఏకగ్రీవం..

**-మాట నిలుపుకున్న తెలుగు తమ్ముళ్లు..**

**కోసిగి, డిసెంబరు 17, ప్రభాతవార్త :** ఎల్ఎల్‌సి కోసిగి సెక్షన్ పరిధిలోని పలు నీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో భాగంగా శుక్రవారం జరిగిన డీసీ (డిస్ట్రిబ్యూటరీకమిటీ) అధ్యక్షుడిగాజంపాపురం అనంతసేనా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. శుక్రవారం జిల్లా పంచాయితీ అధికారి భాస్కర్ కోసిగి సెక్షన్ ఎన్నికల అధికారిగావచ్చారు..అనంతరం ఇంచార్జీ ఎంపీడీవో వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో, ఎల్ఎల్‌సి అధికారి రవిప్రసాద్‌తో కలసి కోసిగి సెక్షన్ పరిధిలోని 5 సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులలో సాగునీరు పారుదల పంపిణీ కమిటీ(డీసీ)కి సంబందించి అధ్యక్షుడిని ఎన్నుకున్నారు.. ముందుగా డీసీ అధ్యక్షుడిగా జంపాపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడైన జే.అనంతసేనారెడ్డిని మరో అధ్యక్షుడు ప్రతిపాదించారు..దీంతో అనంతసేనారెడ్డిని సాగునీటిసంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అలాగే ఉపాధ్యక్షుడిగా రచ్చుమర్రి సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణను డీసీ కమిటీ ఉపాధ్యక్షులుగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..దీంతో ఈ రెండు స్థానాలు కూడ కూటమి మద్దతుదారులే కైవసం చేసుకున్నారు..ఈ మేరకు ఈ ఇద్దరి పేర్లను జిల్లా పంచాయతీ అధికారి జిల్లా కలెక్టర్‌కు పంపించారు..దీంతో అనంతసేనారెడ్డిని ఎల్ఎల్‌సి కోసిగి సెక్షన్ అధ్యక్షుడిగా, వెంకటరమణను ఉపాధ్యక్షుడిగా అధికార పూర్వకంగా ప్రకటించి డిక్లరేషన్ పత్రాన్ని ఈ రెండు స్థానాలు సాధించుకునేందుకు టీడీపీ సీనియర్ నాయకులైన ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, వక్రాణి వెంకటేశ్వర్లు, జక్కనగేని వెంకటేశ్వర్లు, తోవి రామకృష్ణ తమ మాటను నిలుపుకున్నారు..ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జ్ఞానేష్, నాడిగేని అయ్యన్న, చింతలగేని నర్సా రెడ్డి, ఎస్.ఈరన్న, వీరేష్, శివ, తదితరులు పాల్గొనా న్నరు..

# నాసిరకంగా రోడ్డు మరమత్తు పనులు

:- తారువేసి..నిధులను కాజేసి..
:- రోడ్డు మరమత్తు పనులలో నాణ్యత లోపం
:- తూతూమంత్రంగా బిటి రోడ్డు పనులు



**తుగ్గలి,డిసెంబరు 17,ప్రభాతవార్త :** పది కాలాల పాటు ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు రహదారుల మరమత్తులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుండగా అధికారులు మామూళ్ల మత్తు,కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం విరసి పనులు మూన్నాళ్ల ముచ్చటగానే మిగులుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల పరిధిలోని జొన్నగిరి నుండి తుగ్గలి మీదుగా ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను సంబంధిత అధికారులు ఇటీవల మరమత్తులను చేపట్టడం జరిగింది. అయితే రోడ్డు మరమత్తు పనుల్లో నాణ్యల లోపించిందని,నాసిరకం పనులతో ప్రజాధనం వృధా అవుతుందని అటువైపు ప్రయాణిస్తున్న ప్రయాణికులు,వాహనదారులు అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. భారీ వాహనాలు అధిక లోడుతో ప్రయాణిస్తున్న ఈ రహదారిపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలను తూతూమంత్రంగా మరమత్తులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని ప్రయాణికులు దుమ్మెత్తి పోస్తున్నారు. రోడ్డు మరమత్తులకు తీసుకోవాల్సిన కనీస నిబంధనలు పాటించకుండ బిటి రోడ్డు మరమత్తులను చేపట్టడం జరిగింది. ఇంత జరుగుతున్నా సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు పర్యవేక్షించకపోవడం దారుణమని ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రధాన రహదారిపై ఏర్పడిన పెద్దపెద్ద గోతుల్లో బిటీ లేయర్‌లో నిర్దేశించిన మేరకు తారు మిక్స్ చెయ్యకపోవడం వల్ల లేయర్ మొత్తం గ్రావెల్‌గా మారి రోడ్డుపై మళ్లీ గుంతలు తేలుతున్నాయని ఇంత జరుగుతున్నా సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రయాణికులు,ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గమనించి ప్రధాన రహదారిపై నాసిరకంగా వేసిన రోడ్డు మరమత్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

– డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ రమేష్‌బాబు



**కొలిమిగుండ్ల, డిసెంబర్17, ప్రభాతవార్త:** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు హెచ్చరించారు. మంగళవారం సీఐ రమేష్‌బాబు కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల ఆటోడ్రైవర్లకు మరియు ట్రాక్టర్ డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, ప్రతిఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఆయన సూచించారు. అలాగే వాహనాలను అతి వేగంగా నడపరాదని పరిమితి వేగంతో వాహనాలను నడిపి మీ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. అలాగే ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే మీ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధికి కృషి చేస్తా..!

:- ఆలూరు బ్రాంచ్ కాలువ డిసిసి అధ్యక్షుడు క్రిష్టప్ప



**చిప్పగిరి,డిసెంబరు 17,ప్రభాతవార్త :** ఆలూరు బ్రాంచ్ కాలువ అభివృద్ధితో పాటు,రైతుల సంక్షేమానికి,అభివృద్ధికి శక్తివంచన లేకుండ కృషి చేస్తానని ఆలూరు బ్రాంచ్ కాలువ డిసిసి అధ్యక్షుడు నగరడోన క్రిష్టప్ప పేర్కొన్నారు. మంగళవారం గుంతకల్లు పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్లు కలిసి డిసిసి అధ్యక్షునిగా నగరడోన క్రిష్టప్పను,ఇరిగేషన్ డిఈ చంద్రశేఖర్,జెఈలు తిమ్మారెడ్డి,అప్తార్ బేగంల ఆద్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిఈ చంద్రశేఖర్ ఆద్వర్యంలో నూతనంగా డిసిసి ప్రెసిడెంట్‌గా ఎన్నికైన నగరడోన క్రిష్టప్ప ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు డిసిసి ఉపాధ్యక్షులుగా మీసాల రామాంజనేయులు ప్రమాణస్వీకారం చేశారు. ప్రెసిడెంట్‌గా చిప్పగిరి ధనుంజయ,రామదుర్గం రామచంద్రప్ప తదితర ప్రెసిడెంట్‌లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన ఆలూరు బ్రాంచ్ కాలువ డిసిసి ప్రెసిడెంట్ నగరడోన క్రిష్టప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి పెద్దపీఠ వేసిందని కొనియాడారు. సిఎం చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో ఆయకట్టు సాగు రైతులు అభివృద్ధి చెందుతుందన్నారు. సిఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్ ఆద్వర్యంలో ఆలూరు బ్రాంచ్ కాలువ అభివృద్ధికి రైతులతో కలిసి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆలూరు టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. మొట్టమొదటిగా నీటి సంఘం ఎన్నికల్లో ఎక్కడ చూసినా టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవాలు చేసి ఘన విజయం సాధించారన్నారు. దీంతో సిఎం చంద్రబాబునాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మేకల రవియాదవ్,రామదుర్గం తిమ్మయ్య,నగరడోన రంగన్న,మీసాల బసన్న,నగరడోన దుబ్బ నాగన్న,సంజీవరాయుడు,దేగులపాడు ఫర్టిలైజర్ గోవిందరాజులు,తిమ్మాపురం నాగిరెడ్డి,కుందనగుర్తి నెట్టెప్ప,కృష్ణంనాయుడు,నంచర్ల శివలింగ,బెల్డోన మాజీ సర్పంచ్ భీమలింగప్ప,బెల్డోన సీనప్ప,జనార్ధన్ స్వామితో పాటు తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## హిందువులపై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా అరికట్టాలి



**కర్నూలు విద్య, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** హిందువులపై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా అరికట్టాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు కోరారు. దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న నరహరి హరికృష్ణ జాతీయ సంస్థలో కార్యకర్తగా ఉన్న ఆయనపై అర్ధరాత్రి దాడులకు దిగడం జెండా కట్ట వీధి మేడం వారి వీధి రోడ్డులో తను నివసిస్తున్న ఇంటి నం.29/138 వద్ద తీవ్రమైన మంటలు కనబడటం చూస్తే తన మోటార్ బైక్ ఏపీ39ఎస్ జడ్–5715 నం.గల యమహా మంటల్లో తగలబడటమే కాక ఇంటికున్న ప్లాస్టిక్ సీట్ చెక్క స్థంబాలు కూడ ఉద్దేశపూర్వకంగా పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఈహఠాత్ పరిణామంతో కుటుంబ సభ్యులందరు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈవిషయంపై ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఐ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పలు చోట్ల రాయచోటి, వీ కోట, తిరుపతి తదితర ప్రాంతాల్లో హందువులను లక్ష్యంగా చేసుకొని విధర్మీయులు దాడులకు దిగడం తీవ్రమైన చర్యగా భావిస్తున్నట్లు కర్నూలు జిల్లా విశ్వహిందూ పరిషత్ నాయకులు పేర్కొంటున్నారు. ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది.


## డ్రోన్ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చు



**వెలుగోడు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** నేరాలను నియంత్రించడానికి డ్రోన్ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని వెలుగోడు ఎస్ఐ విష్ణు నారాయణ పేర్కొన్నారు. మంగళవారం వెలుగోడు పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో డ్రోన్ కెమెరా ఏవిధంగా అపరేట్ చేయాలి అనే విషయాలపై పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరా ఎక్కడైనా అసాంఘీక కార్యక్రమాలు జరుగుతుంటే అనగా ఓపెన్ డ్రింకింగ్, పేకాట, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి నేరాలను దూరం నుంచి చిత్రించి వారిని అదుపులోకి తీసుకోవడానికి మరియు డ్రోన్ కెమెరా వల్ల అలాంటి నేరాలు జరగవన్నారు. అనంతరం డ్రోన్ కెమెరాతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉపయోగించారు. డి పాల్ పాఠశాల వెనుక ఓపన్ డ్రింక్ చేస్తున్న ఇద్దరిని డ్రోన్ కెమెరా సహాయంతో అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా సమావేశాలు, ర్యాలీలు జరిగినప్పుడు డ్రోన్ కెమెరాలు అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని అరికట్టడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ షాషా వలి, హోంగార్డు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 42మందిపై కేసు కొట్టివేత..!

:- జడ్జి ముందు తనవాదనలు వినిపించిన అడ్వకేట్ టి మధుసూదన్



**ఆదోని అర్బన్,డిసెంబరు 17,ప్రభాతవార్త:** 2014లో పెద్దతుంబళం పోలీస్‌స్టేషన్‌పై జరిగిన దాడిలో అప్పట్లో 42మందిపై పోలీసులు ఐపిసి 307,353, 147,148, ఆర్/డబ్ల్యు149 కింద కేసులు నమోదు చేశారు. అయితే ఈ కేసుపై మంగళవారం అడ్వకేట్ టి మధుసూదన్ వారి వాదనలు వినిపించగా అది విన్న అసిస్టెంట్ సెషన్స్ జడ్జి యజ్ఞ నారాయణ ఈ కేసులో సాక్ష్యాధారాలు లేనందువల్ల 42మందిని నిర్ధోషులుగా నిర్ధారించి కేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు ఇవ్వడం జరిగింది. దీంతో అడ్వకేట్ టి మధుసూదన్‌ను నిర్ధోషులు శాలువా,పూలమాలతో సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

## కందిపంట పరిశీలన



**పత్తికొండ,డిసెంబరు 17,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చక్రాల గ్రామంలో రైతు రవి ఫిర్యాదు మేరకు మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్ భాషా,శ్రీనాథ్‌లు కంది పంట పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ కంది విత్తనాల వల్ల పంట దిగుబడి సరిగా లేదన్నారు. సంబంధిత రైతు ఫిర్యాదు మేరకు రైతు యొక్క పంట వివరాలు పూర్తిగా సేకరించి కంది పంట శాస్త్రవేత్తలకు పరిశీలన నిమిత్తం నివేదికను పంపించడం జరిగింది. ఈ అంశం మీద శాస్త్రవేత్తల ద్వారా వచ్చు నివేదిక వచ్చిన తర్వాత కల్తీ విత్తనాలు అని తేలితే అమ్మిన వారిపై తప్పకుండ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చక్రాల గ్రామ రైతు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నగర్‌కు ఏమైంది..కుల పిచ్చి వ్యాపించిందా..!

**మద్దికెర,డిసెంబరు 17,ప్రభాతవార్త:** భారతదేశము సర్వసత్తాక సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యం అని ఈ మండలంలో చదువుకుని ఎంతోమంది విదేశాలలో ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడిన వ్యక్తులు ఈ దేశం గురించి ఈ గ్రామం గురించి చెప్పుకుంటున్నారు. అక్కడ గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఇక్కడ మాత్రం గబ్బు కంపు కొడుతుంది. అదేనండి ఆ నోట..ఈ నోట..రాత్రి..పగలు..అనకుండ వచ్చే మాటే కులవ్యవస్థకు సంబంధించినది. మద్దికెర మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీ నందు అనేక కులాలకు సంబంధించిన వారు మాత్రం అక్కడికి వెళ్లిన,అక్కడ స్థలాలు కొనుగోలు చేసిన భయభ్రాంతులకు గురి చేసి వెనుకకు పంపడం ఈ మధ్యకాలంలోనే ఒక సంఘటన చోటు చేసుకుంది. హరిజన కాలనీకి చెందిన ఒక వ్యక్తి ఒక వ్యక్తితో కొన్ని లక్షలు వెచ్చించి ఇంటి స్థలాన్ని కొనుగోలు చేశాడు. మీ కులానికి ఇక్కడ స్థానం లేదు నీవు ఇచ్చిన డబ్బు తిరిగి ఇచ్చేస్తామని వారు చెప్పడంతో హవాకై గ్రామ పెద్దలతో పంచాయతీ చేశారు. వారు కూడా నీ డబ్బులు నీవు తీసుకో ఇతర ప్రదేశంలో నీకు స్థలం కేటాయిస్తాం మా ప్రభుత్వ హయాంలో అంటూ హామీ ఇవ్వడంతో చేసేది ఏమీ లేక నిరుత్సాహానికి గురయ్యారు. అదేవిధంగా ఇదే కాలనీకి చెందిన నూతన దంపతులు ఆ నగర్‌లో అద్దెకు తీసుకోవడం జరిగింది. వారిని కూడా ఓ మీది పలానా కులమా అయితే వేరే కాలనీలో ఉండండి అంటూ వారికి కూడా ఆ కాలనీవాసులు హకుం జారీ చేసినట్లు సమాచారం. గతంలో హరిజన కాలనీకి సంబంధించిన వ్యక్తులపై అగ్రకులస్తులు అనేకమార్లు భయభ్రాంతులకు గురి చేసి దాడులు చేయడం జరగడంతో హరిజన కాలనీవాసులు సాయినగర్‌లో నివాసం ఉంటే గత సంఘటనలు ఎక్కడ పునరావృతం అవుతాయోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. కంప్యూటర్ యుగంలో కూడా కుల వివక్ష మండల కేంద్రంలోని రూపాంతరం చెందడం అతిశయోక్తి కాదు సుమ..!

## రైతు సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

:- తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్



**చిప్పగిరి,డిసెంబరు 17,ప్రభాతవార్త :** గ్రామాలలో భూ సమస్యలు పరిష్కరించడం కోసమే రెవెన్యూ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం గుమ్మనూరు గ్రామంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభను రైతులు అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ గ్రామసభలను నిర్వహించి రైతుల భూసమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో రైతులకు సంబంధించి భూ సమస్యలు ఏమైన ఉంటే సభ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సర్వేయర్ నారాయణ,విఆర్ఓలు రంగన్నతో పాటు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి



**మాలపల్లిమం (త్రాలయం),డిసెంబర్ 17,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న రెవినూ్య సదసు్సలను రైతులందరూ తప్పకుండా వినియోగించుకోవాలని మండల తహశిల్దార్ సల్కాపుర ం రవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో రెవిన్యూ సదసు్స నిర్వహించారు. రైతుల వద్దనుండి భూముల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. త్వరలోనే రైతులు ఎదుర్కొంటున్న భూముల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీతారామిరెడ్డి,మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య,ఆర్ఐ ఆదాము,విఆర్ఓలు ఆనందు,నరసప్ప,గ్రామ సర్వేయర్ చిట్టి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి పనులు



**తుగ్గలి,డిసెంబరు 17,ప్రభాతవార్త :** గత ఐదేళ్లలో గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు అన్నారు. మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో మంగళవారం జరిగిన డ్రైనేజీ కాలువ మట్టి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓబులేసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని కనీసం మౌలిక వసతులకు కూడా నోచుకోక దయనీయ స్థితిలో చేరుకున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మీసాల శేఖర్‌తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ ట్యాంకు నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు : మున్సిపల్ కమిషనర్ బేబి



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** పురపాలక ప్రజల దాహార్తిని తీర్చే సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వద్దని అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని నందికొట్కూరు మున్సిపాలిటీ కమిషనర్ బేబీ సిబ్బందిని అదేశించారు. పట్టణ శివారులో ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకును మంగళవారం కమిషనర్ పరిశీలించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ సామర్థ్యం ఇప్పటి వరకు ఎంత నీరు పంపింగ్ చేశారు, ఉన్న నీటిని ఎలా సద్వినియోగం చేస్తున్నారు, తదితర విషయాలపై సిబ్బందితో చర్చించి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ నాసీర్ పాల్గొన్నారు.

## రాయల చెరువు నుండి సాగునీరు విడుదల



**పెద్దకడుబూరు,డిసెంబరు 17,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ఉన్న రాయల చెరువు నుండి టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,ఇంచార్జ రాఘవేంద్రరెడ్డి,డిసి చైర్మన్ రమాకాంత్‌రెడ్డి,మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నల సహకారంతో ఖరీఫ్ సీజన్ పంటలకు చిన్నతుంబళం టిడిపి నాయకులు వీరేష్‌గౌడ్ మంగళవారం ప్రత్యేక పూజలు చేసి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రబీసీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశ్యంతో సాగునీటిని విడుదల చేయడం జరిగిందని అవసరానికి అనుగుణంగా రైతులు నీటిని వాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డీలర్ నరసింహులు,సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ,ఉపాధ్యక్షులు చంద్ర,విద్యాకమిటీ చైర్మన్ వెంకటేశులు,రవి,నాగప్ప,కురువ నాగరాజు,గులాం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై కళాశాల స్థాయి క్విజ్ పోటీలు



**నంద్యాల టెక్కె, 17 డిసెంబరు, ప్రభాతవార్త:** భారతీయ వైద్య సంఘం, నంద్యాల మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్యంపై కళాశాల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. నంద్యాల పట్టణం రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన క్విజ్ పోటీలను మహిళా విభాగం వైద్యురాలు డాక్టర్ కల్పన, డాక్టర్ అనూష సహకారంతో నిర్వహించారు. ఈ పోటీలల్లో శాంతిరాం ఫార్మసీ కళాశాల, రామకృష్ణ డిగ్రీ కళాశాల, ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, నేషనల్ డిగ్రీ కళాశాల, రావూస్ జూనియర్ కళాశాలలకు చెందిన బాలికల జట్లు పాల్గొన్నాయి. పోటీలల్లో శాంతిరాం ఫార్మసీ కళాశాల బాలికలు ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.జి.రవికృష్ణ, డా.జి.రామకృష్ణారెడ్డి, డాక్టర్ మధుసూదన్‌రావులు గెలుపొందిన బాలికలకు బహుమతులను అందజేశారు.

## భూసమస్యల పరిష్కారానికే గ్రామ సభలు



**చాగలమర్రి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని రాజోలి గ్రామంలో రెవిన్యూ సదసు్స నిర్వహించారు. తొలిత గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి రైతుల నుండి వినతులు స్వీకరించారు. రైతుల నుంచి వచ్చిన వినతులకు తక్షణ పరిష్కారం చూపుతామన్నారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ మద్దిలేటి, విఆర్వోలు ప్రసాద్, పద్మశేఖర్, సుబ్బరాయుడు, విలేజ్ సర్వేర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రిక్వెస్ట్ బస్‌స్టాప్‌లో బస్సులు ఆపేందుకు కృషి చేస్తాం -ఎస్సై అశోక్



**వెల్దుర్తి,డిసెంబర్17,ప్రభాతవార్త :** రిక్వెస్ట్ బస్‌స్టాప్‌లో బస్సులు ఆపేందుకు కృషి చేస్తామని వెల్దుర్తి ఎస్సై అశోక్ అన్నారు.గతంలో పోలీస్‌స్టేషన్ వద్ద రిక్వెస్ట్ బస్‌స్టాప్ ఉండేది. ప్రస్తుతం బస్సులు అక్కడ ఆపక పోవడంతో వెల్దుర్తి పట్టణ ప్రజలు, మహిళలు, విద్యార్థినీలు,వృద్దులు పడుతున్న ఇబ్బం దులను మంగళవారం జర్నలిస్టులు ఎస్సై దృష్టికి తీసుకుపోయారు. దీంతో స్పందించిన ఎస్సై అశోక్ డోన్ ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి ప్రజల సౌకర్యంకై రిక్వెస్ట్ బస్‌స్టాప్ విషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిదా్దమన్నారు.త్వరలో వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ ఎదుట డోన్ డిపో బస్సులు ఆగనున్నాయి.

## గోనెగండ్ల డీసీ7 అధ్యక్షుడిగా బాయిగడ్డ ఉస్సేన్ ఏకగ్రీవం

–ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ ఆశీస్సులు ఉస్సేన్‌కే
–సంబారాలు జరుపుకున్న టీడీపీ శ్రేణులు



**గోనెగండ్ల డిసెంబరు 17 ప్రభాతవార్త :** తుంగభద్ర దిగువ కాలువ గోనెగండ్ల సెక్షన్ డీసీ7 అధ్యక్షుడుగా గోనెగండ్లకు చెందిన బాయిగడ్డ ఉస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా కడిమెట్లకు చెందిన సూర్యనారాయణరెడ్డి ఎన్నికయ్యారు.ఈ ఎన్నిక మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించారు.ఎన్నికల అధికారిగా డిప్యూటీ కలెక్టర్ పీ.కొండయ్య ఉన్నారు. గోనెగండ్ల డీసీ7 కింద కలుగొట్ల, మిట్టసోమాపురం, పార్లపల్లి, గోనెగండ్ల,అలువాల, పెద్దనేలటూరు, సీ.బెళగల్ సెక్షన్‌లకు చెందిన డబ్ల్యుఏ ప్రెసిడెంట్ మంగళవారం గోనెగండ్ల ఎంపీడీవో సమావేశ భవనం నందు సమావేశం అయి గోనెగండ్ల బాయిగడ్డ ఉస్సేన్‌ను,కడిమెట్ల సూర్యనారాయణరెడ్డిని,ఏకగ్రీవంగా ఉన్నుకున్నారు. అనంతరం డీప్యూటీ కలెక్టర్ కొండయ్య వీరికి దృవీకరణ పత్రంను అందజేశారు. అనంతరం టీడీపీ నాయకులు మిఠయిలు పంచుకొని సంభరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నజీర్‌సాహెబ్, రామాంజినేయులు, బేతాళ బడేసాహెబ్, రమేష్ నాయుడు, భారతం రహంతుల్లా,దరగల మాబు, నూరఅహ్మద్, రంగస్వామి నాయుడు, రమేష్‌ఆచారి ,డా.మిన్నల్లా,పక్రుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెరిసిన లిటిల్ ఏంజెల్ విద్యార్తులు



**వెలుగోడు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** జాతీయస్థాయి కరాటే పోటీల్లో తమ సత్తాచాటి మెరిసిన లిటిల్ ఏంజెల్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ బ్రోన్జ్ మెడల్స్ సాధించారు. 27వ జాతీయస్థాయి ఐట నేషనల్ ఐటిఎఫ్ టైక్వాండో చాంఫియన్‌షిప్–24 పోటీలు జాతీయస్థాయిఓ ఢిల్లీలో నిర్వహించారు. జాతీయస్థాయిలో లిటిల్ ఏంజెల్స పాఠశాల విద్యార్థులు వై నాగ జస్వంత్‌రెడ్డి, పాల్గొని తమ సత్తాచాటి గోల్డ్ మెడల్, ఎస్ ఇర్ఫాన్, ఎస్ తేజస్ గౌడ్‌లు ప్రతిభ చాటి బ్రౌంజ్ మెడల్స్ సాధించారని కళాశాల కరస్పాండెంట్ డా.ఎం ఎఫ్ ఇమ్మానియేల్ తెలిపారు. జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని బంగారు. కాస్యం పతకాలు సాదించిన క్రీడాకారులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. స్థానికపొట్టి శ్రీరాములు సెంటర్ నుండి పాఠశాల వరకు విజేతలకు ఘనస్వాగతం పలికి క్రీడాకారులకు పూలమాలలు వేసి బాజభజంత్రీలతో పాఠశాలకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ సీనియర్ పాత్రికేయులు జె సుల్తాన్ మోహిద్దిన్ మాట్లాడుతూ కరాటే పోటీల్లో గతంలో ఎన్నడు లేనివిధంగా జాతీయ స్థాయికి వెలుగోడు లిటిల్ ఏంజెల్సి విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటడం మండలానికి గర్వకారణం అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. చదువు విదా్యర్థిని మేదస్సును మెరుగ్గుపరిస్తే క్రీడలు విద్యార్థి శారీరక దృడత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అప్పియ ప్రశాంత, కరాటే మాస్టర్ చంద్రగౌడ్, అధ్యాపక బృందం అనిల్, సలీం, అమీన్, రిచి, రవి, మాలిక్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థినీకి రోటరీ క్లబ్ సైకిల్ వితరణ



**కోవెలకుంట్ల, డిశంబరు 17,ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వం బాలికల ఉన్నత పాఠశాల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థిని సంగు తేజస్వినికి రోటరీ క్లబ్ సైకిల్‌ను వితరణ చేశారు. దీనికి కోవెలకుంట్ల మేజరు పంచాయితీ సర్పంచు మెట్ట సరళ, ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి బాలికకుయ అందించారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ సుఖ వ్యాదులపై అవగాహన కల్పించుకోండి

ఆత్మకూరు ప్రాజెక్టు మేనేజర్ జులిఫికర్ అలిఖాన్




**ఆత్మకూరు,డిసెంబర్17,ప్రభాతవార్త:** హెచ్ఐవి, ఎయిడ్స్ సుఖ వ్యాదులపై ప్రజలు అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలని ఆత్మకూరు మెరిబా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శిభిరంను ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు మేనేజర్ జులిఫికర్ అలిఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా కరపత్రాలు విడుదల చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిబి సూపర్‌వైజర్‌లు మస్తాన్, శ్రీరాములు, ఐసిటిసి సెంటర్ నిర్వహకులు చెరుకు రవికుమార్, జబివుల్లా, ప్రసాద్‌లు హజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సుఖవ్యాదుల కోసం ఎయిడ్స్ ఎలా వస్తుంది. ఎలా రాదు అనే అంశాలను ప్రజలు గుర్తించుకునే విదంగా ముందు ఉండాలని అన్నారు. హెచ్ఐవి వచ్చిన వారికి ఎటువంటిసేవలు అందుబాటులో ఉన్నాయి అనే అంశాలపై తెలియజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఎయిడ్స్ అనేది ఒక రోగం కాదు అదికేవలం మనుషులనుంచి ఎలాంటి వైరస్ వ్యాప్తి చెందకుండా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కొత్త రకమైన మందులు వచ్చాయన్నారు. ప్రజలు హెచ్ఐ ఎయిడ్స్ సుఖవ్యాదుల పట్ల అవగాహన కల్పించే విదంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మెరిబా స్వచ్ఛందసేవా సంస్థ నిర్వహకులు రాజు, లక్ష్మినరసమ్మ, అరుణకుమారి, సంజమ్మ, సరస్వతి, గౌసియా, కీర్తీ, తదితరులు పాల్గోన్నారు.

## జాబ్‌మేళలో 28మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు



**ఆత్మకూరు,డిసెంబర్17,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నైపుణాభివృద్దిశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎన్‌టిఆర్ కేవికే స్టేడియం ప్రాంగాణంలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకరంతో ఏర్పాటు చేసిన జాబ్‌మేళకు యువతి, యువకులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగిందని స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, ఉపాధ్యాయులు జనార్ధన్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. 5 కంపెనీలతో జాబ్ మేళ ఏర్పాటు చేయడంలో అందులో మొత్తం 51మంది హాజరు కాగా 28మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ రైల్వే కృష్ణ, వ్యాయమ ఉపాధ్యాయులు దేవానంద్, శివకుమార్, నహెబ్ సయ్యద్, అసదుల్లా, టైగర్‌బాబు, తైక్వాండో కోచ్ ఖాజాహుసేన్, సామన్న, తదితరులు పాల్గోన్నారు.

# సామాన్య కార్యకర్త నుంచి డిసిసి చైర్మెన్ స్థాయికి కట్టా పరమేశ్వరరెడ్డి

**: కష్టపడి పనిచేస్తే గుర్తింపు..**

**నాపై మరింత భాద్యత పెరిగింది**



**జూపాడుబంగ్లా, డిశంబర్ 17, ప్రభాతవార్త**

తెలుగు దేశం పార్టీలో సామాన్య కార్యకర్త నుంచి కెసి కెనాల్ డిసిసి-1 చైర్మెన్ స్థాయికి ఎదిగిన రాజకీయ దురంధరుడు, నిత్య కృషివలుడు,పార్టీ కార్యకర్తలకు స్పూర్తిదాత కట్టాపరమేశ్వరరెడ్డి. 80 బన్నూరు గ్రామంలో టిడిపిలో ఓ సామాన్య కార్యకర్త నుండి డిసిసి చైర్మెన్ దాకా ఆయన ప్రయాణం ఉంటుందని ఎవరూత ఊహించి వుండరు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందనడానికి డిసిసి చైర్మెన్‌గా కట్టా పరమేశ్వరరెడ్డి నియామకమే నిదర్శనంగా చెప్పవచ్చు. చేయి చేయి కలిపితే సాధించలేనిది ఏది ఉండదు .ఓ సమస్య పరిష్కారానికి ఒకరు ముందడుగేస్తే.. అతడికి మరో మనిషి తోడైతే, వారిని చూసి మరికొంత మంది ముందుకొచ్చి చేయందిస్తే వెంటనే పరిష్కారం లభిస్తుంది. గ్రామ ప్రజలు,పాలకుల సమిష్టి కృషితో 80 బన్నూరు అభివృద్ధి వైపు తీసుకెళ్లిన ఘనత కట్టాదని చెప్పవచ్చు. 1991 వసంవత్సరంలో ఓ సామాన్యకార్యకర్తగా కట్టా తన రాజకీయ ప్రస్థానం ప్రారంబించి టిడిపిలో క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొనే వారు. పరమేశ్వరెడ్డి, అన్న వెంకట శివారెడ్డిలు 50 సెంట్ల స్థలాన్ని 1995లో ప్రాథమిక పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని సమయంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంతో పొరాడి ఆస్పత్రి నిర్మాణానికి 40 లక్షలు నిధులు మంజూరు చేయించారు. 2009 వరదల సమయంలో నెల రోజులు వరద బాదితులకు ఆహారం అందించి అన్నదాతగా పేరు పొందారు. అప్పటి గృహ నిర్మాణ శాఖ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వరద బాదితులకు 250 పక్కాగృహాలు మంజూరు చేయించారు. చెంచులకు భూమికొనుగోలు పథకం కింద 24 మంది రైతులకు 24 ఎకరాలు కొనుగోలు చేయించారు. కెసి కెనాల్ 100 వ తూమును జీరో లైవెల్‌కు తీసుకొచ్చేందుకు అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి తూమును జీరో లెవెల్ వరకు నిర్మించేందుకు రూ.30 లక్షలు మంజూరు చేయడంతో తూము నిర్మాణం పూర్తి చేయించారు. దీంతో 80.బన్నూరు, పోతులపాడు, చాబోలు,తుమ్మలూరు గ్రామాలకు చెందిన 5 వేల ఎకరాల ఆయకట్టుకు కెసి కెనాల్ నీటిని పుష్కలంగా అందిస్తున్న ఘనత కట్టాదే. టిడిపి ప్రభుత్వం హాయంలో మాండ్ర శివానందరెడ్డి సహకారంతో నీరు చెట్టు కింద రూ.1.40 కోట్ల వ్యయంతో పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్ల నిర్మాణం పనులు చేయించారు. 2006 లో పరమేశ్వరెడ్డి భార్య కట్టా హేమలత టిడిపి జెడ్పీటిసి అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. జెడ్పిటీస్సీ సహకారంతో గ్రామానికి 450 ఇందిరమ్మ ఇండ్లు, మండలానికి 1250 వృదాప్య పెంఛన్లు మంజూరు చేయించారు. నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్రశివానందరెడ్డి, ఎమ్మెల్యే జయసూర్యల సహకారంతో కెసి కెనాల్ డిసిసి-1 చైర్మెన్‌గా ఎన్నిక కావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డిసిసి చైర్మెన్ కట్టా పరమేశ్వరెడ్డి మంగళవారం ప్రభాతవార్తతో మాట్లడుతూ కష్టపడి పనిచేసే వారికి తెలుగు దేశం పార్టీలో గుర్తింపు లభిస్తుందనడానికి నా ప్రయాణమే ఇందుకు నిదర్శనమన్నారు. తనకు డిసిసి చైర్మెన్ పదవి రావడంతో మరింత భాద్యత పెరిగిందన్నారు. మాండ్ర, ఎమ్మెల్యేల సహకారంతో కెసి కెనాల్ 99 కిలో మీటర్ దగ్గర తూము ఏర్పాటు చేయించేందుకు కృషిచేయడం జరగుతుందన్నారు. ఈ తూము నిర్మించడం వల్ల ఆనందాపురం, రామసముద్రం, మిట్టకందాల సమీపంలోని సూమారు 6 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. డిసిసి చైర్మెన్ ఎన్నికకు కృషి చేసిన మాండ్ర, ఎమ్మెల్యేలకు కట్టా కృతజ్ఞతలు తెలిపారు.

# మెరుగైన వైద్య సదుపాయం అందజేయండి : జిల్లా కలెక్టరు



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 17, ప్రభాతవార్తః**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యసదుపాయం అందజేయాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా వైద్యసిబ్బందిని అదేశించారు. స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పాఠశాలకు వెళ్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓర్వకల్లు మోడల్ స్కూల్ విద్యార్థులను జిల్లా కలెక్టరు పరామర్శించి మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులకు అదేశించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఓర్వకల్లు మోడల్ స్కూల్ విద్యార్థులు పాఠశాలకు వెళ్తు ఆటోలో రోడ్డు దాటుతుండగా వెనకనుడి ఆటోను లారీ ఢీకొట్టడం జరిగిందన్నారు. సదరు ప్రమాదంలో 5 మంది విద్యారులకు, ఆటో డ్రైవర్‌కు గాయాలు కాగ మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని అందులో సుమంత్ అనే విద్యార్థి తలకు చిన్నపాటి ఫ్రాక్చర్, పొట్టకు గాయం కావడం జరిగిందన్నారు. అందుకు న్యూరో సర్జన్స్, జనరల్ సర్జన్స్ ద్వారా పరీక్ష చేసి సర్జరీ కూడ చేయడం జరిగిందన్నారు. మిగతా విద్యార్థులు ఆటో డ్రైవర్‌కు ఎటువంటి ప్రమాదం లేనప్పటికి వారిని కూడ డిశ్చార్జ్ చేయకుండా ఒకరోజు అబ్జర్వేషన్‌లో ఉంచుకొని ప్రతి గంటకు ఒకసారి వారి ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తు ఉండాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను జిల్లా కలెక్టరు అదేశించారు. కలెక్టరు వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు, డిప్యూటి సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, ఆర్డీఓ సందీప్‌కుమార్, డిఈఓ శ్యామ్యూల్‌పాల్, డా.రామకృష్ణ నాయక్ తదితరులున్నారు.

# రెవిన్యూ సదస్సులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా**



**కర్నూలు రూరల్, డిసెంబర్ 17, ప్రభాతవార్తః**

రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. మంగళవారం కర్నూలు రూరల్ మండలం రుద్రవరం గ్రామంలో నిర్వహిస్తున్న రెవిన్యూసదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందరబ్ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను రెవిన్యూసదస్సులో పరిష్కరించుకోవాలని సూచించారు. పాస్ బుక్కు, మ్యూటేషన్, సర్వే లాంటి సమస్యలను, యూజర్ చార్జీ ఫీజు లేకుండా అన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలకు సూచించారు. అనంతరం తహశీల్దార్, సిబ్బందితో మాట్లాడుతూ ఎన్ని ఆర్జీలు వచ్చాయి, ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేశారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వాటికి ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవిన్యూ అధికారులను అదేశించారు. ఆర్జీలను అన్‌లైన్‌లో నమోదుచేసి ప్రింటెడ్ రసీదులు ఇవ్వాలన్నారు. నెలలోపు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవిన్యూ అధికారులను అదేశించారు. గ్రామానికి శ్మశానవాటిక కావాలని ప్రజలు విజ్ఞప్తి చేయడంతో అందుకు సంబందించిన తగు ప్రతిపాదనలు పంపాలని ఇంచార్జీ తహశీల్దార్‌ను జిల్లా కలెక్టర్ అదేశించారు. కార్యక్రమంలో కర్నూలు రూరల్ ఇంచార్జీ తహశీల్దార్ వెంకటలక్ష్మీ, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# రహదారుల భద్రతా ప్రమాణాలకు పటిష్ట చర్యలు తీసుకోండి

**నంద్యాల, డిశంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి**



జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి సంబందిత అదికారులను అదేశించారు. మంగళవారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సుహాలులో జిల్లా కలెక్టరు అద్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటి సమావేషము జరిగింది. జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా, అర్అండ్‌బి ఎస్‌ఈ శ్రీదరరెడ్డి డిటిసి ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బముగాకలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో రహదారుల భద్రత కోసంపటిష్టమైన చర్యలు తీసుకుంటూ ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రణాలకు భద్రత కల్పించాలని సంబందిత అదికారులను అదేశం చారు. గత రోడ్డు భద్రత సమీక్ష సమావేషములో సూచించిన అజెండా అంశాలకు తీసుకున్న చర్యలు నివేదికలు సంతృప్తికరముగా లేవని కలెక్టరు స్పష్టము చేస్తూ వచ్చే సమావేషానికి పూర్తి స్థాయి చర్యలు తీసుకుని ఖచ్చితమైన భద్రతా ప్రమానాల ఏర్పాట్లు చేసినట్లు నివేదికలు ఇవ్వాలన్నారు. నంద్యాల పట్టణం లో గుర్తించిన 23 బ్లాక్ స్పాట్లో ఎలాంటి చర్యలు చేపట్టారని కలెక్టరు అరాతీశారు.శాంతిరాం మెడికల్ కాలెజి చాబోలి కుందూ బ్రిడ్జి బొగ్గులైన తదితర బ్లాక్ స్పాట్లలలోఅవసరమైన స్పీడ్ బ్రేకర్లు ఎలిమినేషన్ గుర్తింపు సూచికల బోర్డులు జిగ్ బారికేడింగ్ తదితర పనులు చేపట్టి పూర్తి చేయాలని కలెక్టరు సంబందిత అదికారులను అదేశించారు. బొమ్మల సత్రం నుండి నూనెపల్లె బ్రిడ్జి వరకు 2.4కిలో రోడ్డు పనులను సంబందిత కాంట్రాక్టరుచే క్లియర్ ఉన్న చోట వెంటనే పనులు ప్రారంబించేలా చర్యలు తీసుకోవాలని అర్అండ్‌బి ఎస్‌ఈని కలెక్టరు అదేశించారు. జిల్లాలో ఉన్న నలుగురు డియస్‌పిలు రోడ్డు ప్రమాదాలకు సంబందించి హిట్ అండ్ రన్ కేసుల బాదితులకు పరిహారము చెల్లింపుపై అర్డిఓలతో సమన్వయం చేసుకుని నివేదికలు ఇవ్వాలన్నారు.

# కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన ఎంపీ బస్తిపాటి



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 17, ప్రభాతవార్తః**

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో వున్న ఎంపీ బస్తిపాటి కేంద్ర మంత్రి కార్యాలయంఓ ఆమెను కలిసి కర్నూలు పార్లమెంటు అభివృద్ధిపై చర్చించారు. అనంతరం పార్లమెంటు అభివృద్ధికి కావాల్సిన నిధులను కేటాయించాలని నాగరాజు కోరారు.

# పేకాట స్థావరాలపై దాడులు 29 మందిఅరెస్టు చేసిన పోలీసులు

**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

కర్నూలు నగరంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోగల బుధవారపేటలోని కనకదుర్గమ్మ గుడి సమీపంలో పేకాట ఆడుతున్న 29 మందిని అదుపులోకి తీసుకున్నారు ఈ ఈ దాడులు త్రీటౌన్ సీఐ శేషయ్య టూ టౌన్ సిఐ నాగరాజారావు మరో సిఐ నాగ శేఖర్ ఎస్సై మన్మధ విజయాల ఆధ్వర్యంలో జరిగాయి కాగా దాడుల్లో పట్టుబడిన వారిని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి విచారిస్తున్నారు పేకాట స్థావరానికి నిర్వాహకుడు ఎవరనే విషయంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం అయితే ఇందులో ఎంత మొత్తం నగదు దొరికింది అనేది పోలీసులు తెలపాల్సి ఉంది అయితే బుధవారం పేటకు చెందిన ఒక టిడిపి నాయకుని ఆఫీసుకు అతి సమీపంలో ఈ పేకాట స్థావరం ఉండడం గమనార్హం,

# వైద్య ఆరోగ్యశాఖలో మాతా శిశు సేవలు బలోపేతం



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 17, ప్రభాతవార్తః**

వైద్య ఆరోగ్యశాఖలో మాతా శిశు సేవలు బలోపేతం చేయుటలో భాగంగా కిల్కారీ మెసేజ్ విధానం ప్రారంభించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఎల్ భాస్కర్ తెలిపారు. మంగళవారం వైద్యకళాశాల ఓల్డ్ లెక్షరర్ గ్యాలరీ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యంలో కిల్కారి మెసేజ్ విధానంపై ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలు, పట్టణ ఆరోగ్యకేంద్రాల ఆశా నోడల్ అధికారులకు కిల్కారి ప్రొగ్రామ్ రీజినల్ కో-ఆర్డినేటర్ కీర్తి ద్వారా ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈసందరబ్ంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ గర్భిణి స్త్రీలకు నాల్గవ మాసం నుండి కాన్పు తరువాత ఒక సంవత్సరం వరకు వారానికి ఒకసారి (72 వారాలు) వాయిస్ మెసెజ్ (రెండు నిమిషాలు) 01244451660 నంబరు నుండి వచ్చునని తెలిపారు. కిల్కారీ రిజినల్ కో ఆర్డినేటర్ కీర్తి మాట్లాడుతూ వాయిస్ మెసెజ్‌ల ద్వారా ముఖ్యంగా 4 అంశాల (మాతృ ఆరోగ్యసేవలు, శిశు ఆరోగ్యసేవలు, వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ సేవలు) గురించి సలహాలు, సూచనలు ఫ్రీ రికార్డెడ్ (డాక్టర్ పి అనిత) వాయిస్ మెసేజ్ రూపంలో వచ్చునని తెలిపారు. ఈవిధానం ద్వారా గర్భిణి స్త్రీలు, ఒక సంవత్సరం లోపగల పిల్లల తల్లులు మాతా శిశు సేవలను సమయానుసారంగా ఉపయోగించుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిఐఓ డా.నాగప్రసాద్ బాబు, పిఓ ఆర్బీఎస్‌కే హేమలత, డిపిహెచ్ఎన్ఓ అన్నపూర్ణ, డిఈఎంఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బన్నూరు పరమేశ్వరరెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన బన్నూరు పరమేశ్వరరెడ్డిని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అభినందించారు. మంగళవారం పట్టణంలోని కెసి కాలువ కార్యాలయంలో జరిగిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో జూపాడుబంగ్లా మండలం బన్నూరు గ్రామానికి చెందిన పరమేశ్వరరెడ్డి చైర్మన్‌గా, ఎదురూరు గ్రామానికి చెందిన రమణులు వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, తెదేపా నాయకుడు మాండ్ర సురేంద్రనాథరెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా తుంగభద్ర దిగువ కాలువ డి.సి కమిటీ అధ్యక్ష ఎన్నికలు

**- ప్రాజెక్టు స్థాయి చైర్మన్ ఎంపికపైనే ... కూటమి నేతల కసరత్తు ..!**

**- కోడుమూరు టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి,ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని సత్కరించిన డి.సి కమిటీ అధ్యక్షులు**



**కోడుమూరు,డిసెంబర్ 17, ప్రభాతవార్త ః** తుంగభద్ర దిగువ కాలువ కోడుమూరు సబ్‌డివిజన్ స్థాయిలో ఉండే 3 డి.సి కమిటీ ఎన్నికల్లో కూడా కూటమి పార్టీలకు చెందిన అభ్యర్థులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన దిగువ కాలువలోని 8వ డి.సి కమిటి ఎన్నికల్లో 45వ గోరంట్ల సంఘంలోని బోయ చంద్రశేఖర్‌ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా పొన్నకంటి నాయుడును ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు నారాయణరెడ్డి, రామక్రిష్ణలు డిక్లరేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పట్టెక్రిష్ణ,త్రివేది, గోరంట్ల సర్పంచ్ బాలక్రిష్ణ, కున్నూరు మధు, వెంకటేష్, రాజు, జానికీ రాముడు, రాఘవేంద్ర, నీటి సంఘం నాయకులు గొల్లవెంకటేష్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

**డి.సి 9వ కమిటి చైర్మన్‌గా మహేశ్వరరెడ్డి ః** దిగువ కాలువ కింద ఉన్న డి.సి 9 సంఘానికి 50 వ గూడూరు డబ్ల్యుఏ అధ్యక్షులు గుడిపాడు మహేశ్వరరెడ్డి అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగ బి.హనుమంతులను ఎన్నుకున్నారు.

**డి.సి 10వ కమిటి అధ్యక్షులుగా ధర్మారెడ్డి ఎన్నిక ః** దిగువ కాలువ కింద ఉన్న డి.సి 10వ కమిటి ఎన్నికల్లో 55 నీటి సంఘం డబ్ల్యుఏ సంఘంకు అధ్యక్షులను ఏ.ధర్మారెడ్డిని డి.సి కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా వనుమక్కలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎన్నికైన అధ్యక్షులు కోడుమూరు టీడీపీ ఇంచార్జు డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలను శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

**అందరి దృష్టి తుంగభద్ర డివిజన్ స్థాయి ఎన్నకపైనే ..! ః** గత రెండు అంచెలుగా సాగిన నీటి సంఘాల ఎన్నికల్లో భాగంగా తుది ఘటం ఈ నెల 20 వ తేదిన తుంగభద్ర ప్రాజెక్టె స్థాయి చైర్మన్‌తో పాటు,గాజులదిన్నె ప్రాజెక్ట్ల ఎన్నికపైనే కూటమి నేతలంతా దృష్టి సారిస్తున్నారు. ఈ ఎన్నికను కూడా కూటమి పార్టీలకు చెందిన అభ్యర్థులనే చైర్మన్‌గా ఎన్నికచేసేందుకు ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గ స్థాయి కూటమి నేతలంతా కసరత్తు ముమ్మరం చేస్తున్నారు. తుంగభద్ర డివిజన్ స్థాయిలో మొత్తం 10 డి.సిలు ఉన్నాయి. వీటిలో ఆదోని 1,2 సబ్‌డివిజన్ల కింద 4 డి.సి కమీటీలు ఉండగా ఎమ్మిగనూరులో 3,కోడుమూరు సబ్‌డివిజన్ కింద 3 డి.సి కమీటీలు ఉన్నాయి. నేడు డి.సి స్థాయి అధ్యక్ష స్థానాలకు ఎంపికైన అధ్యక్షులతో ఈ నెల 20వ తేదిన డివిజన్ స్థాయిలో చైర్మన్ ఎన్నిక ప్రక్రియను చేపేట్టాల్సి ఉంది.

# సిద్దాపురం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎక్సైజ్ దాడులు

**: 700ల లీటర్ల బెల్లం ఊట ద్వంశం : ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్**

**ఆత్మకూరు,డిసెంబర్17,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో అక్రమంగా తయారు చేస్తున్న నాటుసారా స్థావరాలను గుర్తించి 700ల లీటర్ల బెల్లం ఊటను ద్వంశం చేయడం జరిగిందని ఆత్మకూరు ఎక్సైజ్‌శాఖ కిషోర్‌కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ ఎస్.రవికుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిడెంట్ వి.రాముడు ఆదేశాల మేరకు నాటుసారా నిర్మూలనపై ఎక్సైజ్‌శాఖ దాడులు ముమ్మరంగా కొనసాగిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా నిర్మూలనపై ఉక్కుపాదం మోపి అక్రమంగా నాటుసారా తయారి అమ్మకాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేయక తప్పదని వివరించారు. ఈ దాడులో ఆత్మకూరు ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, జగదీష్, సిబ్బంది పాల్గోన్నారు.





# హనుమంతరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం..

**- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి**



**పెద్దకడుబూరు,డిసెంబరు 17,ప్రభాతవార్త**

పెద్దకడుబూరు మండల టిడిపి సీనియర్ నాయకులు,సింగిల్‌విండో అధ్యక్షుడు,మాజీ ఎంపిపి,మాజీ జడ్‌పిటిసి బాపురం హనుమంతరెడ్డి అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమని ఆయన మరణం పార్టీకి తీరనిలోటు అని ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన టిడిపి నాయకులు రమాకాంత్‌రెడ్డితో కలిసి హనుమంతరెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతరెడ్డి గత 30ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగారని అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక పదవులు చేపట్టి ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణంరెడ్డి,కౌతాళం టిడిపి నాయకులు,పెద్దకడుబూరు మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**డిసి చైర్మన్‌గా రమాకాంత్‌రెడ్డి :** ఇటీవల జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో నాలుగు సాగునీటి సంఘాలను గెలుచుకున్న టిడిపి మద్దతుదారులు మంగళవారం నూతన డిసి చైర్మన్‌ను ఎన్నుకున్నారు. ఎల్ఎల్‌సి కింద డిసి-4 చైర్మన్,వైస్ చైర్మన్లను ఎన్నికల అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డిసి చైర్మన్‌గా రమాకాంత్‌రెడ్డి,వైస్ చైర్మన్‌గా మాలపల్లి చంద్రలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి రామాంజనేయులు విలేకర్లకు తెలిపారు. ఎన్నికైన నూతన డిసి చైర్మన్,వైస్ చైర్మన్లకు ఎన్నికల అధికారి ధృవీకరణ పత్రాలు అందచేశారు.కొత్త చైర్మన్,వైస్ చైర్మన్లను టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఇంచార్జ రాఘవేంద్రరెడ్డి,మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న తదితర టిడిపి నాయకులు పూలమాల,శాలువాలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో టిడిపి కార్యకర్తలు హాజరయ్యారు.

# రేషన్ డీలర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**- తహసీల్దార్ నారాయణరెడ్డి**



**బనగానపల్లె, డిసెంబర్17, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలో 22 రేషన్ షాప్‌లకు దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేది నుండి 23వ తేది లోగా స్వయంగాకాని, రిజిస్టర్ పోస్టుద్వారా కాని డోన్ ఆర్డీవో కార్యాలయానికి చేరేలాగా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తు చేసుకునేవారు స్థానికులై ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయి ఉండాలని, 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి చౌకదుకాణం పరిధిలో స్థానికులై ఉండాలని తెలియజేశారు. రిజర్వేషన్ కేటగిరికి కులధృవీకరణ పత్రం తప్పనిసరిగా జతపరచాలన్నారు. రాతపరీక్ష 80మార్కులకు అబ్జెక్టివ్ టైప్‌లో ఉంటుందని తెలిపారు. ఈనెల 29వ తేది ఉదయం 11గంటలకు డోన్ నందు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. బనగానపల్లె 10షాప్‌లు, భానుముక్కులలో 4, నందవరం గ్రామంలో 2, యాగంటిపల్లె, పసుపల, తిమ్మాపురం, నిలువుగండ్ల, తమ్మడపల్లె షాప్‌లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

# బుడగ జంగాల కాలనీలో పర్యటించిన గుడిసె ఆది కృష్ణమ్మ



**ఆదోని,డిసెంబరు 17,ప్రభాతవార్త**

మండలంలోని మండిగిరి గ్రామంలోని బుడగ జంగాల కాలనీలో టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బుడగ జంగాల కాలనీవాసులు అనేక సమస్యలు ఉన్నాయని కృష్ణమ్మ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రోడ్లు,తాగునీటి సమస్య,బాత్‌రూంల సమస్య ఎక్కువగా ఉందని మహిళలు చెప్పారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.మాజీ ఎంపిపి మురళీ, బాబురావు,నాయుడు, లక్ష్మీకాంతరెడ్డి, జంగాల రామయ్య, పరమేష్, రేవన్, భరత్‌కుమార్, రాఘవరెడ్డి,దేవేంద్ర,భాస్కర్,విజయ , చంద్ర పాల్గొన్నారు.

# పబ్లిక్ సర్వీసు పరీక్షకు అభ్యర్థులు

**: ఉదయం,9,మధ్యాహ్నం 2గంటలకు ఉండాలి**

**నంద్యాల, డిశంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి**

ఈనెల 18నుండి 23వ తేది వరకు జరిగే ఏపి పబ్లిక్ పరీక్షకు హాజరయ్యె అభ్యర్థులు ఉదయం 9 గంటకు మద్యహ్నాము 2గంటలకుపరీక్షకేంద్రములో ఉండాలని నిర్వహానాదికారి చెప్పారు. మంగళవారము స్థానిక రెవెన్యుకార్యాలయంలో అయన సమీక్ష నిర్వహించారు.అయన మాట్లాడుతూ ఏపి పబ్లిక్‌సర్వీసు కమీషన్ పరీక్షలు ఈనెల 18వ తేది నుండి 23వ తేది వరకు అయా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడము జరుగు తుందని చెప్పారు.పరిక్షలు ఉదయం, సాయంత్రము రెండు పూటల నిర్వహించడము జరగు తుందని చెప్నాపరు. వాటికి హాజరయ్యె అభ్యర్థులు ఉదయం పరీక్షకు హాజరు అయ్యె వారు 9గంటలకే పరీక్షహాల్లో ఉండాలని అలాగే సాయంత్రము హాజరయ్యె వారు మద్యహ్నాము 2గంటలకు పరీక్ష కేంద్రంలో ఉండాలని చెప్పారు.

# సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్లుగా టిడిపి పైచేయి..!

**- ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

**ఆలూరు,డిసెంబరు 17,ప్రభాతవార్త**



సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్లుగా టిడిపి పైచేయి సాధించిందని ఆలూరు టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సాగునీటి సంఘాల ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టామన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో (డిసిసి) డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్లుగా హై లెవెల్ కెనాల్(హెచ్.ఎల్.సి.ఏ.బి.సి)డిసి చైర్మన్‌గా నగరడోన కిష్టప్ప చౌదరి,హొళగుంద మండలంలో లెవెల్ కెనాల్(ఎల్ఎల్‌సి) డిసి చైర్మన్‌గా మిక్కిలినేని ప్రసాద్‌లు గెలిచారన్నారు. డిసి వైస్ చైర్మన్లుగా దేగులపాడు వాల్మీకి మీసాల రామాంజనేయులు,గూళ్యం డిసి వైస్ చైర్మన్‌గా కురువ పూజారి మల్లన్నను ఎన్నుకున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకి అవకాశం కల్పిస్తుందన్నారు. మనం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అధ్యక్షులు,ఉపాధ్యక్షులను సన్మానించారు. టిడిపిలో మీరందరి సహకారంతో మిక్కిలినేని ప్రసాద్‌ను అప్పెక్స్ కమిటీ చైర్మన్ చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్లు నగరడోన కిష్టప్ప,మిక్కిలినేని ప్రసాద్,వైస్ చైర్మన్లు దేగులపాడు రామాంజనేయులు,గూళ్యం పూజారి మల్లన్న,హొళగుంద టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య,ఆలూరు టిడిపి మండల కన్వీనర్ అశోక్ యాదవ్,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బివిజి అభిమానులు పాల్గొన్నారు.